THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1930 102046 సంపాదకులు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ, Regd No. H 92

సంపుటి: 19 సంచిక: 37 ** హైద్రాబాద్, బుధవారం 9-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగాపి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

వాల్కాట్, డోన్జులకు బెయిలు నిరాకరణ

బొంబాయి, ఫిబ్రవరి 8

జేనియల్ హెచ్. వాల్కాట్, జె. సి డోన్జులు పెట్టుకున్న బెయిలుదరఖాస్తులను అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు వి. ఎం. గెహానీ నిరాకరించాడు. ఈ ఇద్దరిపై బంగారాన్ని రిస్టువాచీలను భారతదేశానికి చేరవేయడానికి కుట్రపన్నారని నేరం ఆరోపించబడి రి. వాల్కాట్ యునైటెడ్ స్టేట్సు పౌరుడు డోన్జు ఫ్రెంచి జాతీయుడు మేజిస్ట్రేటు విరిద్దరినీ ఈ నెల 22 వరకు పోలీస్ కస్టడీలో ఉంచుటకు ఉత్తరువు చేశారు.

చైనా కవ్వింపుచర్యలు, దురాక్రమణ వేధనాలు

కరువు భత్యపు పెంపుదలకు మారు చౌకగా వస్తువులసప్లయి

ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

పూనా, ఫిబ్రవరి 8

కొత్త ధరల బడుజాబాల ద్వారా నిత్య జీవితావసర వస్తువులను సరఫరా చేసి, కరువు భత్యం అవుడపుడూ పెంచే అవసరాన్ని మానాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ధరలను అదుపులో పెట్టుటకు పలు ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని కూడా మంత్రి చెప్పారు.

కరువు పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు చెల్లించటాన్ని ప్రస్తావించి, "ఫామికవోడ్" ఈ కాలానికి తగినది కాదన్నారు.

ఆహార ధాన్యాలలో స్వేచ్ఛా వ్యాపారం లో పభుయిష్టమైనదనీ, అది ధాన్యాన్ని దాచుటకూ, అతి లాభాపేక్షకూ దారితీయగల ప్రమాదం ఉందన్నారు

నలుదిశలూ కనుపించే చంద్రమండల చిత్రం

వస్తువుకన్న వాటినీడలు పదిరెట్లు పెద్దవిగా నున్నట్లు కనబడుతున్న వైనం

సూర్యోదయం, ఫిబ్రవరి 8

నలుదిక్కులూ చూపగలిగిన చంద్రమండలపు ఛాయా చిత్రాన్ని లూనా 9 పంపింది. దీనిని రష్యాలో టెలివిజన్‌లో ప్రదర్శించారు.

ఒక్క మిల్లిమీటరు పరిమాణంలో వున్న చిన్నచిన్న రాతిముక్కలనీడలు, వస్తువు పరిమాణానికి పదిరెట్ల పెద్దవిగా వున్నట్లు ఈ చిత్రంలో కనిపిస్తున్నవి.

పలుదిశలు చూపగలిగిన ఛాయాచిత్రాన్ని, లూనా-9 పంపిన పలు చిత్రాలను జతచేసి కూర్చారు. ఈ చిత్రాన్ని ఇజ్వెస్తియా పత్రిక ప్రచురించింది.

తిరుగుబాటు కాంగ్రెసు వాదులు సంస్థలను గుర్తించము

కాంగ్రెసు అధ్యక్షుని స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 8

జైపూరు కాంగ్రెసు సమావేశములో వచ్చే చర్చనీయాంశాలపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌లు చర్చించారు. ఈ చర్చలు ప్రధాని ఇంట్లో జరిగాయి.

కాంగ్రెసు తిరుగుబాటు దారులు పార్టీలోనికి ఏ సంస్థ నూ జాము గుర్తించమని, శ్రీ కామరాజ్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు

బెంగాల్‌లో కాంగ్రెసు నుండి వీడిపోయిన కొందరు సమావేశం జరిపి, ప్రత్యేకసంస్థ నిర్మాణానికి నిశ్చయించిన విషయాన్ని అధ్యక్షుని దృష్టికి తేగా, వీరి సమాధానాన్ని ఇచ్చారు.

కరీంనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయములో గాంధీ వర్ధంతి

కరీంనగరం, ఫిబ్రవరి 8

జనవరి 30వ తేదీన గాంధీజీ వర్ధంతి సందర్భమును పురస్కరించుకొని కరీంనగరం కేంద్ర గ్రంథాలయములో "విశ్వదీప్ బాపూజీ అను గాంధీజీ జీవితమూ ప్రదర్శనము జరుపబడినది. "నెహ్రూగారి అంతిమయాత్రి" మున్నగు ఇతర చిత్రములు కూడా ప్రదర్శించబడినవి. యల్. యల్. ఎ. కోరికపై కరీంనగరంజిల్లా పౌరసంబంధాల శాఖ వారి చిత్రములను ప్రదర్శించారు. సుమారు 5 వందల మంది పాఠకులు గ్రంథాలయ కార్యక్రమాలు పాల్గొన్నారు.

పారిశ్రామిక ఆస్తి వ్యవహారాల సదస్సు

కొలంబో, ఫిబ్రవరి 8

పారిశ్రామిక ఆస్తిపై ఐదురోజుల పాటు జరుగనున్న సదస్సుకు సింహళ వాణిజ్యమంత్రి పారంభోత్సవము జరిపారు-

భారతదేశముతో సహా పలు ఆసియా దేశాలు తమ ప్రతినిధులను ఈ సదస్సుకు పంపాయి.

పారిశ్రామిక ఆస్తి విషయములో ఆసియాదేశాలకు ఆసక్తి దాయకమైన పలువిషయాలు చర్చకు వస్తాయి. ట్రేడ్ మార్కులు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యాపారం ఇత్యాది అంశాలు చర్చకువస్తాయి.

సింహళానికి సంబంధించిన చెల్లయ్య సదస్సుకు అధ్యక్షులుగా ఎన్నికయినారు, భారత పౌరులు శ్రీ కె. వి. వెంకటాచలం ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

పలు రకాల పనులకుపకరించే యంత్రసాధనము

త్రిచూరు, ఫిబ్రవరి 8

పలు రకాల పనులకు పనికి వచ్చే యంత్ర సాధనాన్ని ఒక గ్రామస్తుడు నిర్మించాడు. దీనిని ప్రతికా ప్రతినిధుల ముందు ప్రదర్శించాడు.

దీని మెత్తని కొక్కెలతకూ, ప్లయి వుడ్‌తో చిన్నచిన్న ఫాన్సీసామానులు తయారుచేయుటకూ, కత్తులకు పదును పెట్టుటకూ, సన్నని ఇనుపరేకులకు రంధ్రాలు తొలుచుటకు-ఇత్యాది పలు రకాల పనులకూ ఇది వినియోగ పడుతుంది.

ఫిరోజ్పూర్, హుస్సేనీవాలా-కాసూరు రోడ్డు మార్గం

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత, పాకిస్తాన్ సంఘర్షణ వల్ల, పాకిస్తాన్‌లో చిక్కుకుని పోయిన భారతీయులు, భారత దేశంలో చిక్కుకుపోయిన పాకిస్తానీయులు స్వదేశానికి వెళ్ళుటకు వీలుగా ఫిరోజ్పూర్, హుస్సేనీవాలా - కాసూరు రోడ్డు మార్గము ఫిబ్రవరి 16 వ తేదీ నుండి 25 వ తేదీవరకూ తెరువబడి వుంటుందని భారత ప్రభుత్వ అధికార ప్రకటన ఒకటి వెలువడింది

విఫలంకాక తప్పదని భారత ప్రభుత్వ హెచ్చరిక

ఇండియా-పాకిస్తాన్ల మధ్య టెలిఫోన్ సంబంధాలపునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఇటీవలి ఇండియా-పాకిస్తాన్ల ఘర్షణలో చెడగొట్టబడిన లాహోర్ అమృతసర్ ట్రంక్ టెలిఫోన్ లైన్స్ నేడు పునరుద్ధరింపబడినవి. అంతర్జాతీయ సరిహద్దువరకు ఈ లైన్ల మరమ్మతును ఇండియన్ పోస్టు టెలిగ్రాఫ్స్ టెక్నికల్ నిర్వహించినది.

తూర్పువిభాగంలో కలకత్తాపోస్టు టెలిగ్రాఫ్స్ విభాగం వారుతూర్పుపాకిస్తాన్ అధికారులతో సంప్రదిస్తున్నారు. వేడో రేపో ఇటువైపుగూడా టెలిఫోన్ సంబంధాలు పునరుద్ధరింపబడుతాయి.

+

ఇండియా పాకిస్తాన్ యుద్ధఖైదీల అప్పగింత

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులోని హుసేనీవాలావద్ద నేడు ఉభయదేశాల యుద్ధ ఖైదీల రెండవజట్టులను మార్చుకొన్నారు.

ఇండియా 168 పాకిస్తాన్ ఖైదీల అప్పగించగా పాకిస్తాన్ 175 భారత ఖైదీల అప్పగించినది.

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

భారతదేశంపట్ల చైనా అనుసరిస్తున్న దురాక్రమణ విధానాలు యెత్తులు విఫలంకాక తప్పదని భారత ప్రభుత్వము చైనాకు నేడు స్పష్టం చేసింది. జనవరి 6వ తేదీన చైనా ప్రభుత్వము పంపిన లెఖింపులేఖకు సమాధానమిస్తూ భారతప్రభుత్వం చైనా రాజ్య విస్తరణ మరియు దురాక్రమణ వాంఛలు అదిపంపిన లేఖవల్ల వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నది.

నేడు చైనా రాయబార కార్యాలయానికి అందచేసినలేఖలో లడక్‌లోని నిస్సైన్యమండలంలో ఇండియా-చైనాతూర్పుసరిహద్దులోను భాగ్గారిడ్డు ప్రాంతం లాంగ్టూలోను చైనాసైనికులు ప్రవేశించడంవల్ల ఆ తేడా తెలుపనయినది. ఆహారకొరతవల్ల కానీ లేక అంతరంగిక వైదేశికవిధానాలబలపరచుకొనుటకుగాని భారతసైనికులు చైనా భూభాగాలలోనికి చొచ్చుకొని వస్తున్నారనడం శుద్ధఅబద్ధమని భారత ప్రభుత్వం నేటిసమాధానంలో తెలిపింది. స్వీయప్రయోజనాలదృష్ట్యా ఉదికత్తలను ఘర్షణలను రెచ్చగొట్టునది చైనాయేనని పేర్కొన్నది. తొమ్మిదిపేజీలలోగల భారతప్రభుత్వ సమాధానం భారత భూభాగంలోనికి చైనాసైనికులు చొచ్చుకొని వస్తుండటం పచ్చిదురాక్రమణయేనని తెలుపనయినది.

...

శ్రీ బాలకృష్ణకౌల్

రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ నాయకత్వానికి పోటీ చేస్తానని ప్రకటన

జైపూర్, ఫిబ్రవరి 8

రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి ఆర్థిక మంత్రి బాలకృష్ణ కౌల్ పోటీ చేయనున్నారని తెలుస్తున్నది తమను అధిక సంఖ్యాక సభ్యులు బలపరుస్తున్నారని అందుకల్ల పోటీ చేయవలసివచ్చిందని ప్రస్తుత ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా సలహా ఇచ్చారని శ్రీ కౌల్ తెలిపారు.

...

శ్రీ ఎస్. జి. కె. రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8

హైదరాబాద్ టెలిఫోన్సు జిల్లా మేనేజర్ ఎస్ జి కె రెడ్డిని టెలిఫోన్సు టాప్ మేనేజిమెంటునుగూర్చి యునైటెడ్ స్టేట్సులో ఆరునెలపాటు పరిశీలన జరుపుటకు భారత ప్రభుత్వము పంపుతున్నది. వీరు ఢిల్లీమీదుగా వాషింగ్టనుకు ఈనెల 18న బయలుదేరుతున్నారు.

నాగ దుండగుల అకృత్యాలు

ఇంఫాల్ ఫిబ్రవరి 8

మణిపూర్‌లోని ఉఖుల్ సబ్‌డివిజన్‌లోని నాంబామిఖును గ్రామం పై సాయుధనాగులు దాడి కిరాగా తొమ్మిదిమంది నాగదుండగులు పథింపబడినారు. ఫిబ్రవరి ఐదవతేదీన ఈసంఘటన జరిగింది. ఈ గ్రామములోని ఒక నాగా కాన్పించడంలేదు. నాగదుండగులు ఈ గ్రామాన్ని తగులబెట్టారు, నాంబామిఖులెక్ అను మరో పల్లెను సగభాగం తగులబెట్టారు తర్వాతసమీప అడవుల్లోకి పారిపోయారు. ఈ సమాచారం అందగానే మణిపూర్ రైఫిల్స్ దళం ఈ గ్రామాలకు పంపబడింది.

గత నెలరోజులలో 766 ఆహార నేరస్తుల పట్టివేత

స్పెషల్ ఇంటెలిజన్సు యూనిట్ శాఖ పనితీరు

సూపరింటెండెంట్ శ్రీ నాయుడు వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 8

ఈ సంవత్సరం జనవరిమాసం నుండి ప్రత్యేక నేరపరిశోధకశాఖ మొత్తము 766 ఆహార సంబంధమైన నేరాలను పట్టుకొన్నదనీ, ప్రతికలవారికి సూపరింటెండెంటు శ్రీ పి. వి. రాఘవయ్య నాయుడు వివరించారు.

ఈ నేరాలలో దొంగ మార్కెట్ అమ్మకాలు, ఆహారధాన్యాలను అక్రమంగా దాచటం, దొంగతనముగా చేరవేయటం వంటివి వున్నాయనీ మిల్లర్లు, బడా వ్యాపారులుకూడా ఈ నేరాలు చేసినవారిలో ఉన్నారని సూపరింటెండెంట్ చెప్పారు.

ఈనేరాలలో 1832ఆహారధాన్యాన్ని అక్రమంగా దాచినవనీ, 215 కేసులు ఆహారధాన్యాన్ని దొంగ మార్కెట్టులో అమ్మినవనీ 214 ధాన్యాన్ని ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి తరలించిన వనీ 54 కేసులు రాష్ట్రములోని ఒక జిల్లానుండి మరొక జిల్లాకు చేరవేసినవనీ, 151 ఇతరాలని సూపరింటెండెంట్ చెప్పారు.

ఈ కేసుల్లో మొత్తము 1,16,917 క్వింటాలుల వరి ధాన్యము 52,084 క్వింటాళ్ళబియ్యం 287 క్వింటాళ్ళ గోధుమ 810 క్వింటాళ్ళచక్కెర, 898 క్వింటాళ్ళ ఇతరధాన్యాలు చేరివున్నాయన్నారు. ఈసరుకులో 50వేలరూపాయల మేరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని చెప్పారు.

ఇటువంటి నేరాలు చేసిన వర్తకుల లైసెన్సులను రద్దుచేసి, వారి ధరావతును హైదరాబాదు కలెక్టరు స్వాధీనం చేసుకుంటున్నారనీ, ఈ విధంగా ఇప్పటికి 87,500రూపాయలు ప్రభుత్వానికి సంక్రమించినదనీ శ్రీ నాయుడు వివరించారు

ఈశాఖ ఇంతకుపూర్వము చాలా చిన్నదిగా ఉండేదనీ, హైద్రాబాదులో ఒకరు, విజయవాడలో ఒకరు ఇనస్పెక్టర్లు వుండేవారనీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, నిర్మించిన పెంచారన్నారు. ఇపుడు తొమ్మిదిమంది డిప్యూటీ సూపరింటెండెంటులు, 25మంది ఇనస్పెక్టర్లు 88 మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, 58 హెడ్ కానిస్టేబుల్స్, వందకు మించి కానిస్టేబుల్సువున్నారని చెప్పారు. ఈ సంస్థకు ఒక సూపరింటెండెంట్ ఉన్నారనీ ఈ శాఖ ఇనస్పెక్టర్ జనరలు ప్రకటవుంటుందనీ వీరు చెప్పారు.

దీనిని నాలుగు భాగాలుగా విభజించి, నాలుగుమండలాలలో ఉంచారని చెప్పారు. హైదరాబాదు మహబూబ్‌నగర్ ఒక మండలముగానూ, రాయలసీమను రెండవమండలముగాను, ఆంధ్రజిల్లాలను మూడవ, తెలంగాణను జంట నగరాలను నాలుగవ మండలముగానూ ఏర్పరచినట్లున్నారు.

తమశాఖ ఆహార నేరాలు చేసినవారి వెనుక ఎవరుఉన్నారు? ఆహార వ్యవహారాలు చూస్తున్న/ అధికారులు నేరస్తులకు ఎలా తోడ్పడుతున్నారు? ఇత్యాదివిషయాలను కనిపెట్టి ఉంటుందని శ్రీ నాయుడు చెప్పారు. నగరంలో రేషనింగ్ అధికారులను ఆనినీతి నేరాలకు పట్టుకొన్న సంఘటనలను కూడా వీరు ఉటంకించారు.

ఒక ఊరినుండి మరొక ఊరువెళ్ళేవారు వారంరోజుల రేషనుకు మించి కొనిపోకూడదని కూడా చెప్పారు.

జనాభాలో మార్పులను గురించిన పరిశీలనలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

జనాభా వివరాల విషయములో నలిపివేసే సంఘంలో మార్పులుచేసి భారతప్రభుత్వం, ప్రణాళిక సంఘ సభ్యుడు డాక్టర్ వి-కె-ఆర్-వి-రావ్ అధ్యక్షతకింద తీరిగియోగాటు చేసింది. ఈ సంఘంలోని ఇతరసభ్యులు: కేంద్రమంత్రిమండలి సచివాలయంలో ఆనరరీ స్టాటిస్టికల్ ఎడైజర్ ప్రొఫెసర్ పి. సి. మహలనొబిస్, పూనాలో గోఖ్లే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్; నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రీసర్చి డైరెక్టర్ జనరల్ డా॥ పి ఎస్. లోకనాధన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాప్యులేషన్ స్టడీస్ డైరెక్టరు ఎస్. చంద్రశేఖర్, కేంద్ర మంత్రిమండలి సచివాలయంలో సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ డైరెక్టరు డా॥ కె.ఆర్. నాయర్, భారతదేశం రిజిస్ట్రారు జనరల్ శ్రీ ఎ మిశ్రా, డైరెక్టర్ ఆఫ్ జనరల్ హెల్తు సర్వీసెస్‌లో కుటుంబ నియంత్రణ వ్యవహారాల కమిషనర్ బెంబూర్‌లో జనాభా వ్యవహారాల్లో శిక్షణ పరిశోధన సంస్థ డైరెక్టరయిన లెఫ్టినెంట్ జనరల్ ఎస్ సి. ఖాటియా: కేంద్ర కుటుంబ నియంత్రణ సంస్థ డైరెక్టర్ లెఫ్టినెంట్ కర్నల్ బి. ఎల్. రైనా: ఈ సంఘంలో సభ్యుడుగా ఉండి దీనికి కార్యదర్శిగా పనిచేస్తారు.

ఈ సంఘ సభ్యులు ఎడ్‌హాక్ పద్ధతిన యితర సభ్యులను కోఆప్ట చేసుకోవచ్చును. ఈ సంఘసభ్యులు మూడేళ్ళ పాటు పదవిలో ఉంటారు ఈ సంఘం వేర్వేరు విషయాలలో సలహాలిస్తుంది.

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య శాంతి సహకారాలు

నెలకొనుటకు ఆర్థిక సహకారమే శరణ్యమని భారత ప్రధాని వివరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 8

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య శాంతి సహకారాలకు ఆర్థికసహకారమొక్కటే శ్రీరామ రక్ష అని ప్రధాని ఇందిరాగాంధీ ఇచ్చట ప్రసారమైన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూ లో చెప్పారు.

శ్రీమతిగాంధీ ప్రధాని పదవిని స్వీకరించిన పిదప అమెరికా టెలివిజన్ సంస్థ కిచ్చిన తొలి ఇంటర్వ్యూ ఇదే.

భారత-పాకిస్తాన్ వివాదం ఏనాటికయినా పరిష్కార పుకుతుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, తాష్కెంటు ఒప్పందం ఇందుకు ప్రధమ సోపానం కావచ్చని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఈ వాతావరణాన్ని, ఆర్థిక సహకారానికి కూడా విస్తరింపచేస్తే అది ఉభయ ప్రభుత్వాలమధ్య శాశ్వతశాంతి సహకారాలకుగ్యారంటీ కాగలదని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

పాకిస్తాన్ ప్రతిపాదనలపై భారత మంత్రివర్గ చర్చలు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత మంత్రివర్గ అత్యవసరకమిటి సమావేశమై, పాకిస్తాన్ తాష్కెంట్ ప్రకటన చర్చల విషయంలో ప్రతిపాదించిన అరు సూచనలను చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయములో తమ అభిప్రాయాన్ని భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇంకా తెలియజేయవలసి ఉన్నది.

ఈ విషయాలపై ఇంకా వివరాలను తెలుసుకొనుమని కరాచీలోని భారత హైకమిషనరును మంత్రివర్గం కోరింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో భూకంపము, ఐదుగురు స్త్రీల మరణం

క్వెట్టా, ఫిబ్రవరి 8

పశ్చిమ పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలలో భూమికంపించింది. ఈ సందర్భములో ఐదుగురుస్త్రీలు మరణించినట్లు తెలియవచ్చింది.

బాక్టాన్ ప్రాంతములో తీవ్రభూకంపం సంభవించినట్లు పశ్చిమ పాకిస్తాన్ వార్తాసంస్థ ప్రకటించింది.

బాక్టాన్ నగరములోని ఇండ్లలో చాలభాగం పగుళ్లు చూపినట్లు తెలియవచ్చింది.

ఫిబ్రవరి 14న పార్లమెంటు బడ్జెట్ సమావేశ ప్రారంభం

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత రాష్ట్రపతి ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 11 గంటలకు పార్లమెంటు బడ్జెటు సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భములో నేనే ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సమావేశములో వీరు నూతన ప్రభుత్వము రచించవలసిన కార్యక్రమాన్ని వివరిస్తారు-

రాష్ట్రపతి ఉపన్యాసానంతరము ఉభయ సభల సంయుక్త సమావేశము జరుగుతుంది. కీ॥ శే॥ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మరణానికి సంతాపం తెలిపే తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత సభ వాయిదా పడుతుంది-

రెండు సభలలోనూ మూడు లేక నాలుగు రోజు పాటు రాష్ట్రపతి ప్రసంగంపై చర్చజరుగుతుంది. చర్చకు ప్రధాని శ్రీమతిగాంధీ సమాధానమిస్తారు

సాంఘిక ఆర్థిక పరిణామం, ప్రజలపై దాని ప్రభావం

గజెటీర్లలో చిత్రించబడాలని న్యాయమూర్తి ఎక్బోటే వివరణ

వరంగల్, ఫిబ్రవరి 8

చారిత్రక దృష్టిగల మూరిందనీ, అందుచేత వీరు సక్రమములో పరిణామాలను కూర్చుటమువల్ల, గజెటీర్లు ఉపయోగ పడవనీ, న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు

ప్రజలకు వినియోగపడేట్లు సమాచారాన్ని ఇచ్చేట్లు, విజ్ఞానాభివృద్ధికి పాటుపడేట్లు సమాజములో వస్తున్న ఆర్థిక, సాంఘిక పరిణామాలు, సామాన్య పౌరునిపై వాటి ప్రభావాన్ని వివరించేట్లు గజెటీర్లు తయారు చేయాలని వీరుసూచించారు.

వరంగల్ జిల్లా మీద జరిగిన ఒక సదస్సులో ప్రసంగిస్తూన్యాయమూర్తి ఎక్బోటే ఈ విషయాన్ని వివరించారు.

ఈ సదస్సును జిల్లా గజెటీర్ల శాఖ వారు ఏర్పాటు చేశారు.

వివిధ వాసంగాలలోని వందితుల నుండి సమాచారాన్ని సేకరించికూర్చుటము కష్టమైనపని అని చెబుతూ, ఈ కార్యాన్ని సాధించదేవారు నిజాయితీతో లక్ష్యశుద్ధితో పనిచేయాలని అన్నారు.

డాక్టరు మామిడిపూడి వెంకటరంగయ్య సదస్సుకు అధ్యక్షత వహించారు.

ఇండియా పాకిస్తాన్ సరిహద్దులో ఆయుధాల పోగు

అహ్మదాబాద్ పోలీస్ గాలింపు

బొంబాయి, ఫిబ్రవరి 8

రు. 6 లక్షల విలువచేసే బంగారం ఎక్కడఉన్నదో కనుగొనడానికి గుజరాత్ కోసాలోని ఒకమారుమూలపల్లె వద్ద ఊచిభూమిలో పోలీసు మిలటరీ మైన్ డిటెక్టర్లతో వెతుకుతున్నారు. ఈబంగారం 85 కిలోలు ఉంటుందని పోయిన ఆగస్టులో విమానమునుండి దేనియల్ వాల్కాట్ ఇచ్చట పడవేశాడని తలుస్తున్నారు. వాల్కాట్ సహచరుడు జె సి. డోన్జు ఈ బంగారాన్ని తీసుకొనడానికి ప్రయత్నించాడు కాని అక్కడ దట్టంగా గడ్డిఉండటము ఊచిప్రాంతమై ఉండటంవల్ల అతనికి అబంగారం ఎక్కడపడింది దొరకలేదట ఈ ఊచిప్రాంతం వందచదరపుగజాలున్నది, దీనిని ట్రాక్టర్లతో పోలీసులు తవ్వించి బంగారంకొరకుగాలించారు.

గూడూరు సంస్కృతి సమ్మేళనం అధ్యర్యములో నాటక పోటీలు

గూడూరు, ఫిబ్రవరి 8

గూడూరు సంస్కృతి సమ్మేళనము కార్యవర్గము వై. ప్రెసిడెంట్ శ్రీ పి వి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జనవరి 29వ తేదీన సమావేశమై మేనెల మూడవవారములో నాటక, నాటిక, ఏకపాత్రాభినయములలో పోటీలు నిర్వహించుటకు తీర్మానించారు. పైపోటీలకు దరఖాస్తులు ప్రవేశరుసుముతోసహా మార్చి నెల 15వ తేదీలోగా గూడూరు సంస్కృతి సమ్మేళనము కార్యదర్శికి చేరవలసి ఉంటుంది.

....

కొత్తగూడెంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాద్ భవనం

కొత్తగూడెం, ఫిబ్ర 8

రు. 8లక్షలతో నిర్మించబడిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుశాఖ భవనాన్ని సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఎల్. ఆర్. శర్మ ప్రారంభించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ జనరల్ మేనేజర్ శ్రీ పి. సీతాపతిరావు ఆహూతులకు స్వాగతం చెప్పారు.

.... .

హిమాలయ యాత్రాలు

డెహ్రాడూన్, ఫిబ్ర 8

హిమాలయ యాత్రాలగు గంగోత్రి యమునోత్రి ఏప్రిల్ 28వ తేదీన యాత్రికులకై తెరువబడుతవి. బదరీనాథ్ దేవాలయం మే 6వ తేదీన తెరువబడుతుంది.

.... ..

ప్రధానితో ఆఫ్రికాదేశాల రాయబారుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఘనా నైజీరియా ఉగాండా సూడాన్ టాంజానియా దేశాలరాయబారులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలిశారు. ఈ సమావేశం కేవలం సౌజన్యపూర్వకమైనదని అధికార ప్రతినిధి తెలిపారు.

నెలరోజుల్లోగా మరో వెయ్యి టెలిఫోన్ కనెక్షన్లు

విస్తరణ కార్యక్రమం గూర్చి డిస్ట్రిక్టు మేనేజర్ వివరణ

హైదరాబాదు, ఫిబ్ర 8

క్రొత్తగా అమలులోకి తెచ్చిన టెలిఫోను బిల్లులుచేసే విధానం లోపరహితము సమర్థమైనదని హైద్రాబాద్ టెలిఫోన్సు జిల్లామేనేజరు ఎన్.జి.కె. రెడ్డి, నేడు ప్రతికా ప్రతినిధులకు తెలిపారు.

హైదరాబాద్‌లో ట్రంక్‌కాల్ బిల్లులు, లోకల్‌కాల్ బిల్లులు ఈ పద్ధతిలోనే కాకుండా మూడునెలలకు తయారుచేసి పదవతేదీలోగా పంపబడినవి. ఈమధ్య హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాను సందర్శించిన నవీదేశీ నిపుణుల బృందం ఈ క్రొత్త పద్ధతిని చాలా ప్రశంసించింది.

టెలిఫోన్ క్రొత్త కనెక్షన్లనుఇవ్వడములో గూడా అభివృద్ధి స్థితిలో ఉన్నామని నగరంలోని పెద్దఎక్స్‌ఛేంజి అగు గౌలిగూడాలో 1964 సెప్టెంబర్‌వరకుఉన్న అన్ని దరఖాస్తులకు కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని వీరు తెలిపారు.

1962 సెప్టెంబర్‌లో 8 వేల టెలిఫోన్ కనెక్షన్లతో ఏర్పరచబడిన ఈ జిల్లాలో ఇప్పుడు 18వేల టెలిఫోన్లు కలవు. ఇంకొక నెలరోజులలోగా మరో వెయ్యి టెలిఫోన్ కనెక్షనులు ఇవ్వబడుతాయి నాల్గవ ప్రణాళిక ఆఖరు నాటికి 85 వేల లైన్లు ఐనవ ప్రణాళికాంతానికి 6 వేల టెలిఫోన్ లైన్లు ఇవ్వబడుతాయి. ఈ టెలిఫోన్ జిల్లా ఆదాయం ప్రస్తుతం 1.4 కోట్లు ఇటీవల రేట్లు పెంచబడినందున ఈ ఆదాయములో 15 శాతం పెరగవచ్చు.

జైపూరుకు నేడే ప్రధాని ఇందిరాగాంధీ రాక

నెహ్రూనగర్, ఫిబ్ర 8

భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలలో పాల్గొనడానికి రేపు ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడికి వస్తున్నారు. ఫిబ్రవరి 11వ మహారాణి కళాశాలలో స్త్రీల సమావేశములో ప్రధాని ప్రసంగిస్తారు.

రుచికరమైన వంటలకు టెలిఫోన్ బ్రాండ్

మిరిచి పౌడర్

మంచి మెంపక్కాయల నుండి తయారయిన కల్తీ లేని కారప్పొడి

మేఘజీ జీవరాజ్ షా
బేగం బజార్, హైదరాబాదు

Kiran

మేలైన కళ్ళజోళ్ళు

డాక్టర్ల నిర్ణయం ప్రకారం అత్యంత శ్రద్ధతో

అందమైన ఫ్రేములతో

కళ్ళజోళ్ళు

సరసమైన ధరలకు తయారుచేయబడును

హార్డీ అండ్ కంపెనీ

124 మహాత్మాగాంధీరోడ్, నికింపు దాబాద్ ఫోన్: 78116

ఐ. ఎ. ఎఫ్. ఏర్‌మన్ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌లో ఏర్‌మన్ రిక్రూట్ మెంటు గలదు.

వయస్సు:- జాలితాలో చేరిన తేదీకి 17 నుండి 20 సం॥ వయస్సు వుండవలెను. విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష సాంకేతిక వృత్తులకు సైన్సు, గణితములు తప్పక చదివి యుండవలెను.

శరీరదార్ఢ్యత:- ఎత్తు 5' అంగుళాలైన (2) దెష్టంలోన గాలి పీల్చినపుడు కనీసం 32" గాలి పీల్చినపుడు 2" తప్పనిసరిగా వుండవలెను. దృష్టి వినిపించుట సాధారణ ఆరోగ్యం మామూలుస్థాయిలో వుండవలెను.

ఎంపిక:- రిక్రూటింగ్ సెంటర్‌లో ఇవ్వబడిన అవసరమైన పరీక్షలు పాసగుటనుబట్టి వుండును.

అర్హతగల అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపైన జేగంపేట, ఏర్‌ఫోర్స్ స్టేషన్, ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసులో ప్రతిసోమవారం ఉ॥ 7-30కు గుర్తు నుదాహరించిన సర్టిఫికెట్ల రిజినల్స్‌తో హాజరుకావలెను.

(i) విద్యావిషయిక సర్టిఫికెట్ (ఎస్ ఎస్ ఎల్ సి/ఎస్ ఎస్/మెట్రిక్)

(ii) గత ఆరుమాసములలో గెజిటెడ్ ఆఫీసర్, హెడ్ మాష్టర్ లేక ప్రిన్సిపాల్ చే సంతకంచేసి యివ్వబడిన సదవడిసర్టిఫికెట్ దిగువ సుదాహరించిన ప్రదేశములలో కూడా అభ్యర్థులపరీక్ష/ ఇంటర్‌వ్యూ చేయబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీస్, చిత్తూర్ 10-2-66 ఉ॥ 8-0 గం॥
రహదారి బంగ్లా గోదావరి 17-2-66 ఉ॥ 9-0 గం॥
ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీస్ ఖమ్మం 24-2-66 ఉ॥ 9-0 గం॥

అభ్యర్థులు, పరీక్షలు, ఇంటర్‌వ్యూ వైద్యపరీక్షలు జరిపి కుదిగా పంపించే వరకు రిక్రూటింగ్ సెంటర్లలో 3, 4 రోజులు వుండవలెను. అభ్యర్థులు భోజన వసతులు తామే స్వయంగా చూచుకోవలెను. మొదటిరోజు అనుమతించబడిన అభ్యర్థుల మాత్రమే తదుపరి రోజులలో పరీక్షించబడును.

DA-1(294)/65

తాష్కెంట్ ఒప్పందంపై రిట్ పిటీషన్

సుప్రీంకోర్టుచే నేడు విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఇండియా-పాకిస్తాన్‌లు చేసుకున్న తాష్కెంట్ ఒప్పందం రాజ్యాంగ రీత్యా చెల్లనేరదని పెట్టుకున్న రిట్ పిటీషన్ విచారణను సుప్రీంకోర్టు రేపటికి వాయిదా వేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని ఖాదర్ వానివాసి అబ్దుల్ రహమాన్ ఈపిటీషన్ పెట్టుకున్నాడు.

ఈ రిట్ పిటీషన్ కొన్ని రాజకీయ అంశాల లేవదీస్తున్నదని అవి కోర్టులో చర్చింపదగినవికావని ప్రధాన న్యాయమూర్తి పి బి గజేంద్రగడ్కర్ అన్నారు పిటీషనర్ న్యాయవాదియు. ఎం. త్రివేది కోర్కెపై రేపటికి విచారణ వాయిదా వేయబడింది.

చాంద్రీ విశ్వావసు సం॥
మాఘ కృష్ణ చవితి
ఉ 7-12 ఉపరి పంచమి
తె 4-51 హస్త రా 9-59
ఉప 7-16 మొ॥ 9-5 వరకు
పునః తెవ 5-36 నుంచి
(శాలివాహనశకము:20-11-1887)
9-2-1966 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 ఫిబ్రవరి 1966 బుధవారం

చైనాకు మరొక చెంపదెబ్బ

—(o)—

కమ్యూనిస్టు చైనా మీద క్యూబా ప్రధాని డాక్టర్ ఫైడల్ కాస్ట్రో చేసిన తీవ్రమైన విమర్శ వివరాలు రెండురోజుల కిందట క్యూబా పత్రికలలోను, యితర దేశాల పత్రికలలోను ప్రచురితమైనవి. క్యూబా లాటిన్ అమెరికాలోని ఒక చిన్న దేశము; అమెరికాపట్ల తీవ్రమైన ద్వేషము, వైరము ఉన్న కమ్యూనిస్టు ప్రభుత్వము డాక్టర్ కాస్ట్రో నాయకత్వాన క్యూబాను పాలించుచున్నది. లాటిన్ అమెరికాలోని, ఒక్క లాటిన్ అమెరికాయే కాదు మొత్తము అమెరికా ఖండాలలోని ఒకే ఒక కమ్యూనిస్టు దేశము క్యూబా. క్యూబాను పాలించుచున్న కమ్యూనిస్టులు తీవ్రమైన విప్లవవాదులని, అతివాద కమ్యూనిస్టులని, రష్యా-చైనాల మధ్య జరుగుచున్న సిద్ధాంత సంబంధమయిన వివాదములో క్యూబా చాలవరకు కమ్యూనిసు చైనా పాలకుల వైపు మొగ్గు చూపుచున్నదని మొన్నటివరకు భావించబడినది. కాని రెండురోజుల కిందట క్యూబా ప్రధాని డాక్టర్ ఫైడల్ కాస్ట్రో చైనా పాలకుల మీద చేసిన దాడిని గమనించిన వారికి పైఅభిప్రాయము నిరాధారమయినదిగా స్పష్టము కాగలదు.

ప్రత్యక్షమయిన సంబంధాల ద్వారాను, రష్యా వ్యతిరేక ప్రచార సామగ్రి ద్వారా ను క్యూబా సాయుధ బలాలను విధ్వంసము చేయడానికి కమ్యూనిస్టు చైనా ప్రయత్నించుచున్నదని క్యూబా ప్రధాని డాక్టర్ కాస్ట్రో ప్రకటించినాడు. క్యూబా ప్రధాని కమ్యూనిస్టు చైనా పాలకుల మీద చేసిన విమర్శ యింతటితో ఆగలేదు. కమ్యూనిస్టు చైనా పాలకులు యీ రోజు ప్రపంచములోని వివిధ దేశాలలో, విభిన్న ప్రాంతాలలో అమలు జరుపుచున్న దురాగతాలను, హింసాకృత్యాలను, విధ్వంసక చర్యలను, యుద్ధోన్మాద పూరితమయిన దురాక్రమణ విధానాలను, సామ్రాజ్యవాద తత్వపు విస్తరణ వైఖరిని డాక్టర్ కాస్ట్రో తన విమర్శలో వివరముగా బట్టబయలు చేసినాడు. అంతేగాక క్యూబా మీద కమ్యూనిస్టు చైనా బలాత్కారాన్ని, ఒత్తిడిని, బెదరింపులను ప్రయోగించుచున్నదని, హీనాతిహీనమయిన బందిపోటు దొంగతనానికి గూడ చైనా కమ్యూనిస్టు తయారగుచున్నారని క్యూబా ప్రధాని డాక్టర్ కాస్ట్రో ప్రకటించినాడు.

కమ్యూనిస్టు చైనా పాలకుల మీద చేసిన విమర్శ యింతటితో ఆగలేదు. కమ్యూనిస్టు చైనా పాలకులు యీ రోజు ప్రపంచములోని వివిధ దేశాలలో, విభిన్న ప్రాంతాలలో అమలు జరుపుచున్న దురాగతాలను, హింసాకృత్యాలను, విధ్వంసక చర్యలను, యుద్ధోన్మాద పూరితమయిన దురాక్రమణ విధానాలను, సామ్రాజ్యవాద తత్వపు విస్తరణ వైఖరిని డాక్టర్ కాస్ట్రో తన విమర్శలో వివరముగా బట్టబయలు చేసినాడు. అంతేగాక క్యూబా మీద కమ్యూనిస్టు చైనా బలాత్కారాన్ని, ఒత్తిడిని, బెదరింపులను ప్రయోగించుచున్నదని, హీనాతిహీనమయిన బందిపోటు దొంగతనానికి గూడ చైనా కమ్యూనిస్టు తయారగుచున్నారని క్యూబా ప్రధాని డాక్టర్ కాస్ట్రో విశదము చేసినాడు.

క్యూబాకు బియ్యపు సరఫరాలను తగ్గించి వేయడము ద్వారా కమ్యూనిస్టు చైనా అమెరికా వలయములో చేరిపోయినదని, కేవలము రాజకీయ కారణాలకొరకు కమ్యూనిస్టు చైనా పాకులచేతమయిన, అమానుషమయిన ఆర్థిక ఆంక్షలను అమలు పరచినదని క్యూబా ప్రధాని చైనా కమ్యూనిస్టు నియంతలను ఖండించినాడు. క్యూబా ప్రధాని డాక్టర్ ఫైడల్ కాస్ట్రో కమ్యూనిస్టు చయినాకు వ్యతిరేకముగా ప్రయోగించిన యీ పదజాలము బహుశః యిప్పటివరకు మరే యితర కమ్యూనిస్టు దేశము ప్రయోగించి ఉండదు. డాక్టర్ కాస్ట్రో చేసిన యీ దాడి చాల మందికి ఆశ్చర్యాన్ని కలిగించినది. మొత్తము మీద ఆ ఫిర్కా, ఆసియాలోనే కాకుండా అమెరికా ఖండపు దేశాలలో గూడ కమ్యూనిస్టు చయినా నిజస్వరూపము బట్టబయలు కావడము చాల సంతోషకరమయిన విషయము.

జాడతెలియని ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికై అన్వేషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

నిన్నటి నుండి జాడ తెలియకుండా పోయిన ఫోకర్ ఫ్రెండ్ షిప్ విమానాన్ని వెతుకుటకు నేటిఉదయం ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం వెళ్ళినది. వాతావరణ స్థితి శ్రీనగర్ ప్రాంతములో ఈ రోజుగూడా బాగుపడలేదు. ఢిల్లీ నుండి నేడు శ్రీనగర్ వెళ్ళాల్సిన ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం రెండుగంటలు ఆలస్యంగా బయలు దేరింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి రాజీనామా సమస్య

తిరిగి పరిశీలింపబడే అవకాశం

జైపూర్, ఫిబ్రవరి 8

రాజస్థాన్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు మోహన్‌లాల్ సుఖాడియాచే తమపదవికి రాజీనామా ఇప్పించేసి కాంగ్రెసు సంస్థ పనికి పడలాలా లేదా అను విషయమై ప్రధాని శ్రీమతి గాంధి పునరాలోచిస్తున్నటుల తెలుస్తున్నది శ్రీ సుఖాడియా గత 11 సంవత్సరాలుగా రాజస్థాన్ ముఖ్యమంత్రిత్వాన్ని నిర్వహిస్తున్నారు. వీరిని పార్టీకి పదలడం రాజకీయంగా పరిణామాలన్నీ ఎంతవరకు సమంజసంఅన్న ఆలోచన తిరిగి రేకెత్తింది కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ మరియు ప్రధాని శ్రీమతి గాంధీలో శ్రీ సుఖాడియా మరొకమారు తమవిషయాన్ని చర్చించగలరని తెలుస్తున్నది.

జాతీయ ఆహార విధానం

విధిగా రూపొందించాలని పార్లమెంటు సభ్యులు శ్రీ వి.కె. కృష్ణమీనన్, గుజ్రాల్‌ల సూచన

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 8

దేశమంతటిమీద ఆహార విషయం అధికారాన్ని చలాయించగల జాతీయ ఆహారసంస్థను నెలకొల్పే అధికారాన్ని పార్లమెంటు ప్రభుత్వానికివ్వాలని శ్రీ వి.కె. కృష్ణమీనన్ సూచించారు.

"కేరళ కొరకు బియ్యాన్ని పొదుపు చేయండి" అన్న ఉద్యమాన్ని ప్రారంభించిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ గుజ్రాల్ శ్రీకృష్ణమీనన్ సూచించినట్లు పార్లమెంటు జాతీయ ఆహార విధానాన్ని రూపొందించాలనీ అన్ని రాష్ట్రాల లోనూ విధిగా ధాన్యం లెవీలు వసూలుచేసేట్లు చూడాలని ప్రతిపాదించారు.

వీరిద్దరూ ఒకే బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ఈ విషయాలను చెప్పారు.

కొన్ని పరిపాలనా సంబంధమైన ఇబ్బందులవల్ల అన్ని రాష్ట్రాలలోనూ ఒకేవిధమైన ధాన్యపు పోర్కూర్ మెంటు అమలుజరుపుటకు వీలులేదని ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వాదానికి సమాధానముగా వీరి ప్రకటన చేశారు.

జాతీయ ఆహార విధానాన్ని రూపొందించుటకు ప్రతిబంధకమైన పాలనా అడ్డంకులను తొలగించాలని శ్రీకృష్ణమీనన్ సూచించారు. మనకు జాతీయ ఆహార విధానాన్ని ఏర్పాటు చేసే వీలులేదు అని ప్రభుత్వ సభ్యులు ఎవరూ అనరాదని కూడా వీరు స్పష్టంగా ప్రకటించారు.

పెట్టుబడిదారీ పథంలో భారతదేశ పయనం

సోషలిస్టు విధానం వైపునకు కాదని ప్రణాళికా సభ్యులు డా॥ వి. కె. ఆర్. వి. రావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత ఆర్థిక వ్యవస్థ సోషలిస్టు గమ్యం వైపు పయనించుటకు బదులు అది పెట్టుబడిదారీ విధానం వైపునకు కొట్టుకపోతున్నదని ప్రణాళికా సంఘ సభ్యులు డా. వి. కె. ఆర్. వి. రావు అన్నారు.

సోషలిస్టు సమాజ నిర్మాణానికునన మెంతవరకు నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాం అనే అంశంపై తాము వ్రాసిన పత్రంలో శ్రీరావు ఈ విషయాన్ని వివరించారు.

కాంగ్రెసుపార్టీ చెప్పుకొనే సోషలిస్టు ధ్యేయం మధ్య అరి దానికొక రూపమేలేదని, దానికొక రూపాన్ని ఇచ్చే ప్రయత్నమే జరుగుటలేదని డా॥ రావు స్పష్టం చేశారు.

పెట్టుబడి దారీ మనస్తత్వము, అభివృద్ధి సాధనలో పెట్టుబడి దారీ దృక్పథము, గమనించ దగినంతగా పెరుగుతున్నసమయంలో ప్రభుత్వ విధానాలూ, కార్యక్రమాలు ఈ పరిణామాన్ని నిరస పరచుటకు కూడా ప్రయత్నించటంలేదని అన్నారు.

ఆర్థికాభివృద్ధి, సంఖ్య వివరాలు తెలుపుతున్న దానికంటె తక్కువగానే ఉన్నదని డా॥ రావు అన్నారు.

పరిశ్రమలలో కార్మికులు పాల్గొనటము అనేది అటు పైపేటు రంగములోగాని, ఇటు ప్రభుత్వరంగంలో గానిలేదని, వ్యవసాయ కార్యక్రమాలలో సహకారోత్పత్తి స్థానంలేకుండా పోయిందని చెప్పారు.

ప్రభుత్వ పన్నుల విధానమూ, పన్నుల ఎగవేతను ప్రభుత్వం అరికట్టలేక పోవటం ఆదాయంలోని వ్యత్యాసాలనూ, సంపద మధ్యలోనివ్యత్యాసాలనూ తగ్గించాలన్న అభ్యుదయకరమయిన ఆశయాన్ని వమ్ముచేసినదని డా॥ రావు వివరించారు.

అనిలి పద్ధతుల నవలంబించి సొమ్మును ఆర్జించిన వారు తమ సొమ్మును, ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణకు పెట్టుబడి పెట్టుటకు తగు ప్రోత్సాహం కల్పించబడుతున్నదని డా॥ రావు తమపత్రంలో వివరించారు.

సోషలిస్టు విధానం వైపునకు కాదని ప్రణాళికా సభ్యులు డా॥ వి. కె. ఆర్. వి. రావు స్పష్టీకరణ

ప్రతిపక్ష నాయకులకు ప్రధాని ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 14న పార్లమెంటు భవనములో ప్రధాని శ్రీమతి గాంధిని కలవవలసినదిగా ప్రతిపక్షాల నాయకులను పార్లమెంటరీ వ్యవహారాలు కమ్యూనిశేషనుల మంత్రి ఆర్. సత్యనారాయణనిన్హా ఆహ్వానించారు.

చైనా నూతన కార్మిక విధానం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

దిగజారిపోతున్న చైనా ఆర్థిక వ్యవస్థ కుంటుపడిపోకుండా అరికట్టడానికి పెకింగ్ ప్రభుత్వం వింతయిన విధానాలను అనుసరిస్తున్నది. కొత్త కొత్త పద్ధతులు ప్రవేశపెట్టుతున్నది. కార్మికుల విషయంలో కూడా చైనా కొత్త పద్ధతి ప్రవేశపెట్టింది. అదివరకే కష్టాలకు లోనౌతున్న చైనారైతులు కొత్త కార్మిక విధానంతో, మరీ బాధలకు లోను కావలసివచ్చింది.

గత సంవత్సరం మే నెలలో ప్రవేశపెట్టిన ఈ కొత్త పద్ధతి ననుసరించి, రైతులు పరిశ్రమలలోనూ వ్యవసాయ క్షేత్రాలలోనూ ఇక్కడా అక్కడా మారుతూ, పనిచేయవలసివుంటుంది ఈ కొత్త పద్ధతివలన కార్మికుల కొరతవుండదని చైనాలో అధికారులు ప్రచారము చేస్తున్నప్పటికీ, ప్రజలుమటుకు దీనికి సుముఖులుగాలేరు. కార్మిక కొరత సమస్య పరిష్కారమే ఈకొత్త పద్ధతి ఉద్దేశమని ప్రజల అభిప్రాయ పడుతున్నారు. "చిక్కులు కలిగొచ్చునే భయంతో కొన్ని సంస్థలు శాస్త్రీయ పద్ధతిని కార్మికులను నియమించటానికి ఇష్టపడటంలేదు" ని చైనా పత్రికలలో ప్రచురించబడిన వార్తలు బట్టి తెలుస్తున్నది.

గుజరాత్‌లో దున్నే యంత్రాల కర్మాగారం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8

(యు.పి.ఎస్) రెండుకోట్ల రూపాయల వ్యయముతో గుజరాత్ ప్రభుత్వము పవర్ టిల్లర్స్ (దున్నే యంత్రాలు)ను ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నెలకొల్పటానికి నిశ్చయించింది.

వీటి నిర్మాణానికి ఉపయోగించే భాగాలన్నీ (విదేశాలనుంచి దిగుమతి చేసుకునే మూడుశాతము విడిభాగాలు మినహా) భారత దేశములోనే ఉత్పత్తి చేయబడునవి. ఒక్కొక్క యంత్రము సుమారు పదివేలరూపాయలవుతుందని అంచనా వేయబడింది

ఇంతవరకూ ఈ దున్నే యంత్రాలు సరకు జపాన్ నుంచి దిగుమతి అవుతున్నవి.

గుజరాత్ ప్రభుత్వము తలపెట్టే ఈకర్మాగారము, పటా 200 యంత్రాలను ఉత్పత్తి చేయగలదని, దేశంలోని యువ ఇంజనీర్లకు ఈ కర్మాగారములో అవకాశమివ్వటము జరుగుతుందని తెలుస్తున్నది.

శిక్షితులగు ఉపాధ్యాయుల కేడర్ నిర్మాణం

శ్రీమతి వైలెట్ ఆల్వా అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

మనదేశములో సుశిక్షితులగు ఉపాధ్యాయుల కేడర్ నిర్మాణానికై నిర్దిష్టమైన జాతీయ విధానాన్ని ఒకటి రూపొందించాలని రాజ్యసభ డిప్యూటీ చైర్‌మన్ శ్రీమతి వైలెట్ ఆల్వా నేడు వాదించారు.

విద్యా విధానము మరియు కార్యక్రమము మన దేశములో విజయవంతము కావాలంటే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ప్రాధాన్యము ఇవ్వాలని వీరుతెలిపారు.

జాతీయ మహిళా విద్యాసమితి ఎనమిదవ వార్షిక సమావేశానికి శ్రీమతి ఆల్వా ప్రారంభోత్సవము చేస్తూ పాఠశాలల నభ్యసన పెంచవలసి వస్తుండగా శిక్షితులగు ఉపాధ్యాయుల కొరత ఉండటము విద్యా ప్రయోజనాలకు భంగకరమన్నారు. పిన్నవయస్కులగు బాల బాలికలలో మంచి గుణాలను శీలాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు తగు శిక్షణ ఇవ్వడమే కాక సమాజములో గౌరవమైన స్థానాన్ని ఇవ్వాలని ఉద్యోగ భద్రతను కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక కౌన్సిల్‌ను ఏర్పరచడము సముచితమన్నారు.

శిక్షితులైన ఉపాధ్యాయుల కొరత పాఠశాలలో శిక్షణ పొందని ఉపాధ్యాయుల నియామకము విద్యాస్థాయితగ్గిపోకుండటానికి కారణమని ఈసమితి చైర్‌మన్ శ్రీమతి రజాకరణ్ అన్నారు ఉపాధ్యాయుల శిక్షణకై కరెస్పాండెన్సు కోర్సుల నడపడము బాగుంటుందన్నారు ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభించిన కరెస్పాండెన్సు కోర్సును అన్ని రాష్ట్రాలకు విస్తరించవచ్చన్నారు. 1965-66 లో మహిళా విద్య ప్రత్యేక కార్యక్రమానికై అలాట్ చేసిన రూ. 266.59 లక్షలు 1966-67లో రూ. 211.04 లక్షలకు తగ్గించడమువల్ల శ్రీమతి కరణ్ విచారాన్ని వ్యక్తము చేశారు.

ఉత్తరప్రదేశ్ అతివాద కమ్యూనిస్టు డిటెన్యూల నిరశనవ్రతం

లక్నో, ఫిబ్ర 8

తమ కుటుంబాలకు ఇస్తున్న అలవెన్సులను పెంచాలని, అస్వస్థులుగా ఉన్న డిటెన్యూలకు సక్రమమైన వైద్యసదుపాయాలను కలుగజేయాలని ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జైళ్ళలో నిర్బంధించబడిన అతివాద కమ్యూనిస్టు ఖయిదీలు నిరసనవ్రతం కొనసాగిస్తున్నారు.

చెకోస్లావాక్ పరిశ్రమలలో కార్మికుల సంఖ్య

ప్రాగ్, ఫిబ్రవరి 8

చెకోస్లావాకియా ఆర్థిక రంగంలోని మొత్తం కార్మికులలో దాదాపు 40శాతం మంది పరిశ్రమలలో పనిచేస్తున్నారు. 1964లో ఈసంఖ్య 1,844,000మంది. వీరిలో 621,000 మంది లోహపరిశ్రమలలోనూ, 182,000మంది జవళి పరిశ్రమలలోనూ, 172,000మంది ఇంధన పరిశ్రమలలోనూ పనిచేస్తున్నారు. 1948-1964దశలో పారిశ్రామిక కార్మికులు 941,000మందిఎక్కువయ్యారు. దేశపు తూర్పుప్రాంతంలో అంటే స్లొవాకియాలో పారిశ్రామికీకరణ మూలముగా కార్మికులసంఖ్య 121 శాతం పెరిగింది. ముఖ్యంగా ఇంజినీరింగు పరిశ్రమలలో కార్మికులసంఖ్య బాగా పెరిగింది. అది 1964లో 1948లో కంటె రెండింతలయింది. లోహ, రసాయనిక ఇంధన, విద్యుత్ పరిశ్రమలలోకూడా కార్మికులసంఖ్య బాగా ఎక్కువైంది.

దక్షిణాఫ్రికావర్ణవివక్షత బాధితులకు సహాయం

సమితిచే ధర్మనిధి ఏర్పాటు

న్యూయార్కు, ఫిబ్రవరి 8

దక్షిణాఫ్రికాలో సమితి ఏర్పరచిన ధర్మకర్తృత్వ నిధి ట్రస్టీల కమిటీలో పనిచేయుటకు ఐదు రాజ్యాలు పాకిస్తాన్ చిలి మొరాకో సైప్రియాస్వీడెనులు ఎంపిక చేయబడినాయి.

గత సంవత్సరము జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అనుసరించి ఈనిధి ఏర్పరచబడినది. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత కింద బాధలనుభవించేవారికై న్యాయసహాయాన్ని ఇచ్చుటకు ఈనిధి ఏర్పరచబడింది. వర్ణ వివక్షత కింద కాందిశీకులయ్యేవారికిగూడా ఈనిధి నుండి సహాయము ఇవ్వబడుతుంది. ఈ నిధికై 18 దేశాలు 8 లక్షల డాలర్ల విరాళాన్ని ప్రకటించాయి.

15వ శతాబ్దపు భూగోళ శాస్త్రజ్ఞుని రచనల ప్రచురణ

బాకు, ఫిబ్రవరి 8

(టాస్) సోవియట్ ప్రాచ్య పరిశోధకులైన జియా బునియాతోవ్, 15వ శతాబ్దపు భూగోళ శాస్త్రజ్ఞులైన అబ్దెవ్ ఆర్ రషీద్ అల్-దిమాషకీ గ్రంథాన్ని రష్యన్ భాషలోకి అనువదించారు. ఈ గ్రంథము ఇంత వరకు ప్యారిస్ నగరములో భద్రపరుపబడి ఉంది. అల్-బకూవి తమ పూర్వుల గ్రంథాల ఆధారముగా అనేక కొత్త విషయాలను కనిపెట్టారు బాకూ, నఖిచెవాన్ మొదలైన ఆజర్‌బైజాన్ నగరాలలోని ప్రజా జీవితాన్ని, ఆచారాలను గురించి చక్కని పరిశీలనలను జరిపారు. ఆ పరిశీలనలను బట్టి 500 సంవత్సరాలకు పూర్వమే ఆజర్‌బైజాన్ చమురు ఇతర దేశాలకు ఎగుమతి అవుతూ ఉండేది.

మధ్య యుగపు పండితులైన అల్-బకూవి గ్రంథము, బాకూ నగరంలో ప్రచురించబడుతుంది. ఈ గ్రంథ అనువాదకులైన జియా బునియాతోవ్, చారిత్రక శాస్త్రములో డాక్టరేటు డిగ్రీ పుచ్చుకున్నారు. మధ్య యుగం నాటి టాన్స్ కకేషియా, సమీప ప్రాచ్య ప్రాంతాల చరిత్రలనుగురించి కొన్ని గ్రంథాలను రచించారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలములో పోలెండ్ రాజధాని అయిన వార్సా విముక్తి కోసము వీరోచితముగా పోరాడి "సోవియట్ వీర" బిరుదును సంపాదించారు.

కాశ్మీరు మంత్రి మీర్ ఖాసీం రాజీనామా

జమ్మూ, ఫిబ్రవరి 8

కాశ్మీరు మంత్రి సయ్యద్ మీర్ ఖాసీం తమ పదవికి రాజీనామా నిచ్చారు. ముఖ్యమంత్రి సాదిక్ వీరి రాజీనామాను అంగీకరించారు.

అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వ కార్యనిర్వహణకు తోడ్పడుటకుతాము మంత్రివర్గంలో చేరామనీ, ఇపుడుఆపని ముగిసినది గనుక రాజీనామా నిచ్చామని మీర్ ఖాసీం చేసిన ప్రకటనలో వివరించారు.

విదేశీవ్యాపారపు లోటు భర్తీకి బ్రిటిష్ ప్రభుత్వ చర్యలు

లండన్, ఫిబ్రవరి 8

బ్యాంకుల ఆస్తుల విధానాన్ని మరింత సంకుచితపరచుతూ, వ్యాపార బోర్డు అధ్యక్షులు డగ్లస్ జెన్కిన్సు సభలో ప్రకటన చేశారు. దీనివల్ల ప్రభావం ప్రజల జీవితావసర వస్తువుల మీదేకాక, మోటారుకార్లమీదకూడా పడుతుంది.

విదేశ వ్యాపారములో వస్తున్న నష్టాన్ని పూడ్చుటకే ఈచర్యగయికొనబడినదని వీరు వివరించారు. విదేశీ వ్యాపారానికి దెబ్బ తగిలేవిధంగా వినిమయ సరకు పరిశ్రమలు పెరుగకుండా చూచుఉద్దేశ్యముతోనే తామా చర్య తీసుకున్నట్లు డగ్లస్ జెన్కిన్సు చెప్పారు.

"ప్రామాణిక నిఘంటువు, భాష, సాహిత్య చరిత్ర

ఉత్తమ విమర్శకు అవసరమని డా. అడపా రామకృష్ణారావు అభిప్రాయం

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్ర 7

ఈనాడు తెలుగులో సాహిత్య అధికారం, సామర్థ్యం లేనివాళ్ళందరు విమర్శకు పూనుకొంటున్నారని, అలాంటివారి విమర్శనాగ్రంథాలను "అల్లరి" పెట్టక తప్పదని నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయం "సాహితీ సప్తాహం" లో ప్రసంగిస్తూ డా॥ అడపా రామకృష్ణారావు అభిప్రాయము వెలిబుచ్చారు.

"ఆంధ్రసాహిత్యము - పరిణామప్రక్రియలు" పై వారం రోజులనుండి జరుగుతున్న ప్రసంగాలలో నేడు చివరి రోజున "వాటకము-విమర్శనము" అనే అంశాలపై ఉపన్యాసాలు జరిగాయి.

కామర్సు కళాశాధ్యక్షులు డా. వి. వి రామనాథం అధ్యక్షతవహించారు.

విమర్శనము

"తెలుగులో విమర్శనము" పై ఆంగ్లభాషోపన్యాసకులు డా. అడపా రామకృష్ణారావు ఉపన్యసిస్తూ తెలుగులో ఉత్తమమయిన సమగ్ర విమర్శకు అవసరమయిన మూడు అంశాల కొరతవుందని. ప్రామాణికమయిన భాష, నిఘంటువు, సాహిత్యచరిత్ర అనేవి ఇంతవరకు వెలువడలేవని అన్నారు.

ఇక విశ్వవిద్యాలయాలలో పండితులు విద్యార్థుల కుద్దేశించినూతనమే ప్రత్యేకించి సాహిత్యచరిత్రలు, విమర్శనములు వ్రాసుకుంటున్నారు ఆ అంశాలపై ప్రజలకు అందుబాటులోవుండవలసినవి రాలేదు సమగ్ర ఆంధ్ర సాహిత్యచరిత్ర ఇంకా వెలువడలేదు. ఇప్పుడు అలాంటివున్నకాలు వస్తున్నా వాటిపై 'సమగ్రమని' వాసుకోడం సాహసమే అనిపించుకొంటుంది సరియైన విమర్శనకు శాస్త్రీయ ప్రామాణికమయిన పద్ధతులు అందుబాటులో లేవు. ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీవారు 17 వ శతాబ్దమునుండి ఇంతవరకువున్న ఆంగ్ల సాహిత్య చరిత్రపై ఆదుబాటులోవుండే ధరతో సంపుటాలు ప్రచురించారని ఆయన చెప్పారు.

మనకు సాంప్రదాయకమయిన విమర్శనంలో రసం, శైలి, పాకం, వస్తు దృష్ట్యా చర్చ జరిగిందని, దానివల్ల ఇప్పుడు ప్రయోజనంలేదన, తర్వాత ఇంగ్లీషుభాషావిమర్శనా పద్ధతి ప్రభావంతో తెలుగులో విమర్శనాప్రక్రియ మార్పుచెందినదని డా॥ అడపా రామకృష్ణారావు వెల్లడించారు.

డా॥ కట్టమంచి రామలింగారెడ్డి ప్రకటించిన కవిత్వ తత్వవిచారంతో ఆధునిక విమర్శ ప్రారంభమవుతుంది. ఆ పుస్తకంద్వారా ఆయనఎత్తిపొడుపులతో హేళనతో అలంకారశాస్త్రంవల్ల చమురునష్టం తప్ప వేరే ప్రయోజనం లేదన్నారు. ఒక రకంగా షాక్ ఇచ్చారు. ఆయన నిస్పృహతో అపుస్తకము రచించలేదు తరువాత మార్క్సిస్టు సిద్ధాంతాల ప్రభావంతో శ్రీ గోపీచంద్ "ప్రబంధాలపై" శ్రీ జి వి కృష్ణారావు "నాటకాలపై" శ్రీ కె.వి. రమణారెడ్డి "గురజాడ" "కవికోకిల"పై విమర్శ గ్రంథాలు వ్రాశారు. వారు అందులో వాస్తవ జీవితాన్ని సాంఘిక ప్రయోజనాన్ని ఆధారముగా తీసుకొన్నారు. స్వాతంత్ర్యానంతరము ఆకాడమీలు ఏర్పడినాక పోటీలుపెట్టి కొన్ని అంశాలపై విమర్శనా గ్రంథాలను ఆహ్వానిస్తున్నారు. పోటీలో నెగ్గిన విమర్శనా గ్రంథాలుకూడా కొన్ని ఉత్తమస్థాయిలో వున్నాయని అయినా నేటివరస్థితులలో సాహిత్యఅధికారం సామర్థ్యము లేకుండా విమర్శలు వ్రాయడం మానేయాలని డా॥ అడపారామకృష్ణారావు సలహాఇచ్చారు.

నాటకం

"తెలుగులో నాటకాలు" పై డా॥ ముదిగొండ వీరభద్రశాస్త్రి ప్రసంగం ప్రారంభిస్తూ వందఏళ్ళ అవధిలో దాదాపు 1500 నాటకాలు రచించబడినా ఇంకా తెలుగులో ఉత్తమ నాటకం ఏది? అనే ప్రశ్నగానే మిగిలిపోయిందని తమఆవేదన వెలిబుచ్చారు.

పరిహేనువందలనాటకాల్లో కేవలం వంద నాటకాలు మాత్రం పుస్తకాల షాపుల్లో లభ్యమవుతున్నాయి. నాటకాలలో యుగవిభజన ఇంకా సక్రమముగా సంతృప్తికరంగా జరుగల

భారత సేనాధిపతి జనరల్ చౌదురి రావల్పిండి ప్రయాణం

సైన్యం ఉపసంహరణకై పాక్ సేనాని జనరల్ మూసాతో సంప్రదింపుల నిమిత్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ మూసాతో సంప్రదింపులకై భారత సర్వసేనాని జనరల్ జె. ఎన్. చౌదురి రేపు రావల్పిండి వెళ్ళుకున్నారు. ఫిబ్రవరి 10వ తేదీన వీరు ఢిల్లీకి వాపస్ వస్తారు. జనరల్ చౌదురి జనరల్ మూసా ఉభయదేశాల సైన్యాలు గత ఆగస్టు 5వ తేదీ స్థితికి ఎంతవరకు ఉపసంహరింపబడినవి లేనివి సమీక్షిస్తారు. తాష్కెంట్ ఒప్పందం ప్రకారం ఈనెల 25వరకు సైనిక ఉపసంహరణలు పూర్తి కావాలి.

పారిశ్రామికరంగంలో స్వయం సమృద్ధి సాధన కృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

వ్యవసాయ రంగంలోనూ పారిశ్రామిక రంగములోనూ తదితర రంగాలలోనూ స్వయం సమృద్ధిని సాధించడం అత్యవసరమని ఆటీవలి యుద్ధం మనకు పాఠం నేర్పింది. దేశ స్వాతంత్ర్యాన్ని ప్రజల జీవన విధానాన్ని పరిరక్షించుకోడానికి అన్ని రంగాలలోనూ స్వయం సమృద్ధి సాధనకు హృదయపూర్వకమైన కృషి సత్వరం కొనసాగాలని ప్రతి ఒక్క భారతీయుడూ గుర్తించాడు.

విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే వస్తువులకు, సరుకులకూ ప్రత్యామ్నాయమైన వాటిని దేశములోనే తయారుచేయడం, దేశీయమైనవాటిని వాడుకచేయడము తద్వారా స్వయం సమృద్ధిని సాధించడానికి కృషి లోగడే ప్రారంభమైంది. పాకిస్తాన్‌లో ఇటీవల సంభవించిన సాయుధ పోరాటం విదేశ మారక ద్రవ్యం విషయంలో ఏర్పడిన గడ్డుపరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని మరింత వేగముగా అమలు జరపడము అత్యంతావశ్యకమైంది. మన రక్షణ కృషినీ దేశ స్వాతంత్ర్య పరిరక్షణనూ దృష్టిలో పెట్టుకొని యికముందు యీ కార్యక్రమాన్ని అనువైన విధంగా నిర్వహించాలి.

దిగుమతులకు ప్రత్యామ్నాయంగా దేశీయసరుకులఉత్పత్తి వాడకం అనేక పరిశ్రమల్లో కొనసాగించడానికి కొలది నెలల క్రిందట భారీ ఎత్తున కృషి ప్రారంభమైంది. ప్రయివేటురంగము, ప్రభుత్వరంగంలోని పరిశ్రమల యొక్క పూర్తి సహకారంతో కొనసాగుతున్న యీకృషి ఫలితముగా విదేశ మారక ద్రవ్యాన్ని పెద్ద మొత్తాలలో ఆదా చేయవచ్చునీ సంతృప్తికరమైన ఫలితాలను సాధించవచ్చునీ రుజువైంది. ఈ కృషిలో మూడు దశలున్నాయి. దిగుమతి చేసుకొంటున్న వస్తువులకు బదులుగా వాటినిదేశంలోనే తయారు చేయడం దేశంలోని ఉత్పత్తి సాంకేతిక సామర్థ్యాన్ని సమీకరించి అవసరమైన విడిభాగాలనూ వనిముట్లనూ దేశములోనే తయారుచేయడం పరిశ్రమలు, పరిశోధనా సంస్థల మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందించడము తణశాలం వృథా కాకుండా దేశీయ ఉత్పత్తులనుభారీఎత్తునకొనసాగించాలి.

200 కుటుంబాలు నివసించే భవనంలో అగ్ని ప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 8

రెండువందల కుటుంబాలు నివసిస్తున్న ఆరు అంతస్తుల భవనంలో నిన్న రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. పద్దెనిమిదిఅగ్నినిర్వాపకదళఫయిర్ ఇంజనులు రెండుగంటలకాలం పోరాడి అగ్నిని అదుపులో పెట్టాయి.

సహాయ కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నది.

పరిశ్రమలవారూ సాంకేతిక అభివృద్ధి వ్యవహారాల డైరెక్టరు జనరలు కార్యాలయంవారూ సన్నిహితముగా సంప్రతింపులు కొనసాగించి కార్యోన్ముఖులు కావడంవల్ల ఇప్పటికే మంచి ఫలితాలు సిద్ధించాయి.

సిమెంటు ఫ్యాక్టరీల యంత్రపరికరాలు

రోజుకు 600 టన్నుల సిమెంటు ఉత్పత్తి చేయగల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి యంత్రపరికరాల దిగుమతి యిటీవలివరకూ రూ.45లక్షలు ఖర్చు అయ్యేవి. ఇప్పుడు పరిశ్రమల సహకారంతో ఆ వ్యయం రూ. 30 లక్షలకు తగ్గింది. పాకిస్తాన్‌తో ఇటీవలి సాయుధ పోరాటం ఫలితముగా ఈ ఉత్పత్తివ్యయం రూ 27.5 లక్షలకు తగ్గించబడింది. ప్రస్తుతము గల 15 నిమెంటు ఫ్యాక్టరీల సాలుసరి ఉత్పత్తి రేటు యిదే విధముగావుంటే సాలుకు రూ. 7.5లక్షలు ఆదా కాగలవు.

బాయిలర్ల పరిశ్రమ విషయంలో, గత మూడు నెలలుగా అమలు జరుగుతున్న ప్రత్యేక చర్యల ఫలింగా, 1 కోటి రూపాయల విలువగల విదేశ మారక ద్రవ్యం ఆదా కానున్నది. సైకిళ్ళు, కుట్టుయంత్రాల పరిశ్రమలో సాలీనా రూ. 80 లక్షలు ఆదా అవుతాయి. నికెల్ ప్లేటుకు బదులు ఎనామల్ వాడుకచేయడము, కుట్టుయంత్రాల విడిభాగాల దిగుమతిని తగ్గించడం యిందుకు కారణాలు.

కేబుళ్లు, తీగల పరిశ్రమలో రాగి, సీసంలకు బదులు అల్యూమినియం వాడుక చేయడంలో, సాలుకు రు. 2 కోట్లు ఆదా అవుతాయి. దిగుమతి చేసుకుంటున్న రబ్బరుకు బదులు, కృత్రిమ రబ్బరును వాడుకచేయడం వల్ల. సాలీనా 10లక్షల రూపాయలు ఆదా అవుతున్నాయి. విద్యుచ్ఛక్తి దీపాలు, నైలాన్ దీపాలతో, ఇత్తడి తొడుగులకు బదులు అల్యూమినియం తొడుగులు వాడుక చేయడమువల్ల సాలీనా రూ 84లక్షలు పొదుపు అవుతాయి.

మోటారుకారు పరిశ్రమ

మోటారుకారు పరిశ్రమ, దాని అనుబంధ పరిశ్రమలలో. సాలుకు రు. 4కోట్లు ఆదాఅవుతాయి. తీగ పరిశ్రమలు దేశీయ ఉక్కును వాడుకచేయడమువల్ల, సాలీనా 2కోట్ల రూపాయలు వచ్చే ఆరునెలలలో ఆదాఅవుతాయి. ఇదేవిధంగా, రసాయనికాలు, రంగులు, పైర్లు. గాజు, ఔషధాల పరిశ్రమలలో కూడ కొంతమొత్తాన్ని ఆదాచేయవచ్చు.

హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగారం మరొక ఉదాహరణ ఇటీవలివరకూ దిగుమతి చేసుకుంటున్న మిశ్రమ ఉక్కుకొరతవల్ల ఉత్పత్తి చాలవరకూ తగ్గించవల్సివస్తుందనీ, కార్మికులను కూడ తగ్గించవల్సి వస్తుందని భయపడడం జరిగింది ఆ ఫ్యాక్టరీ. భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలలోని ఇంజినీర్ల తెలివితేటలవల్ల ఐదు రకాల మిశ్రమ ఉక్కును దేశంలోనే ఉత్పత్తిచేయవచ్చునని తేలింది. ఈ రీత్యా సాలుకు 2కోట్ల రూపాయల విలువగల విదేశ మారక ద్రవ్యం ఆదాఅయింది.

దిగుమతి చేసుకుంటున్న సరుకులు, యంత్రపరికరాలకుబదులు దేశంలో నే ప్రత్యామ్నాయంగా వాటిని ఉత్పత్తి చేయడములో విజయం సాధించిన సందర్భాలెన్నో వున్నాయి. ఎంచుకొన్న కొన్ని ఇంజినీరింగు పరిశ్రమలలో గత రెండు,మూడు, నెలలుగా అమలు జరుపుతున్న ప్రత్యేక చర్యల ఫలితంగా. సాలీనా రూ 20కోట్లు ఆదా అవుతాయి. అయితే ఈవిజయాలు భవిష్యత్తులో సాధించవల్సిన వాటితో పోలిస్తే స్వల్పంగానే కన్పించవచ్చు.

భూగోళపు నిర్మాణ పరిశీలనలో కొత్తపద్ధతి

కాకు, ఫిబ్రవరి 8(టాస్)

భూగోళపు నిర్మాణాన్ని గురించి తెలిపేది సీస్మిక్ తరంగాలేనని అందుచేత భూగోళపు నిర్మాణాన్ని పరిశీలించడంలో అనద్ధతినే అనుసరించాలని పామో రగిమోవ్ అనే యువ కవి సోవియట్ శాస్త్రజ్ఞుడు సూచించాడు. దురదృష్టవశాత్తు ఆయన తమ 34 వపటనే గుండె జబ్బువల్ల మరణించారు. ఆయన రాసిన ఆఖరి వ్యాసంలో పైసూచన చేయబడింది. ఆపద్ధతికి ఆయన "కారకమ్ పద్ధతి"అని పేరుపెట్టారు.

సీస్మోగ్రామ్‌లలో, భూగోళపు సీస్మిక్ తరంగాలను, ఆకేంద్రంవున్న ప్రాంతపు భౌగోళిక నిర్మాణాన్ని ప్రతిఫలింపజేసే స్థానిక తరంగాలనుంచి వేరు చేయడం కష్టం. అందుచేత,వివిధ కేంద్రాలు నమోదుచేసే సీస్మోగ్రామ్‌లను పోల్చిచూసి వాటిలో వుండే కేంద్రాలనుబట్టి పైరెండు రకాల సీస్మిక్ తరంగాలను వేరుచేయవచ్చునని యీ ఆజర్ బైజాన్ శాస్త్రజ్ఞుడు సూచించాడు. రగిమోవ్ మరణానంతరం, ఆయన సహచరులు ఆ పరిశోధనను కొనసాగిస్తున్నారు.

రష్యా, అమెరికా, బ్రిటన్లకు భారతీయ రెడిమేడ్ దుస్తుల ఎగుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

విదేశీ వాణిజ్య సంస్థవారు, రెడిమేడ్ దుస్తులు తయారుచేసే పారిశ్రామికుల సంఘ సహకారంతో, రెడిమేడ్ దుస్తులను విదేశాలకు ఎగుమతి చేయుటముపై ఫిబ్రవరి 10, 11 తేదీలలో గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

అంతర్జాతీయ వాణిజ్యసంస్థ వివిధ ఉత్పత్తుల విదేశీ ఎగుమతులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పలుదశాల సరుకులపై ప్రత్యేక సదస్సులను జరుపుతున్నది. ఈసదస్సుల పరంపరలో ఇది ఒకటి.

కేంద్ర వాణిజ్యమంత్రి (శ్రీ) మనూభాయిషా గోష్ఠిని ప్రారంభిస్తారు.

భారతదేశంలో తయారైన రెడిమేడ్ దుస్తులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. 1964లో 2.17కోట్ల రూపాయలసరుకు ఎగుమతైంది. అమెరికా, బ్రిటన్, రష్యాలతో పాటు దాదాపు 50దేశాలకు మనదేశపు రెడిమేడ్ దుస్తులు ఎగుమతవుతున్నాయి.

రాజకీయాలకు దూరంగా ఉండడని విద్యార్థులకు ప్రొఫెసరు హితవు

విజయవాడ, ఫిబ్రవరి 8

రాజకీయాలకు దూరంగా ఉండమని, శ్రీనివాస రంగరాయ వైద్య కళాశాల ప్రధానజీ ప్రొఫెసరు డా॥ పి రామచంద్రరావు విద్యార్థులకు సలహా ఇచ్చారు.

ఆంధ్ర లయోలా కాలేజ్ "హాస్టల్ డే" దినోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ నలవరచుకోవాలని హితవు చెప్పారు.

అగ్నిప్రమాదంలో 18 మంది మృతి

మనిలా, ఫిబ్రవరి 8

దక్షిణ వియత్‌నామ్‌లోని ఇలో ఇలోపట్టణంలో జరిగిన అగ్నిప్రమాదములో కనీసం 18 మంది మరణించారని 12 మంది జాడతెలియడములేదని తెలుస్తున్నది. 5 మిలియన్ స్టెర్లింగ్‌ల విలువచేసే ఆస్తి ధ్వంసమైంది.

నేడే చూడండి!

మైనగాళ్లకు మైనగాడు

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైసెస్
-విడుదల నవయుగ

కాటకంఏర్పడినప్రాంతాలలోని పట్టణాలు
మంచినీటి సౌకర్యం కల్పించుటకు కేంద్రం సహాయం అభ్యర్థన
హైదరాబాద్ ఫిబ్రవరి 8
కాటక పరిస్థితులకు గురియైనపట్టణాలలో మంచినీటి సౌకర్యం కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రమునుండి ఆర్థిక సహాయాన్ని కోరిందని మున్సిపల్ వ్యవహారాలమంత్రి చెంచురామానాయుడు ఇక్కడ పత్రికలవారికి తెలిపారు. మన రాష్ట్రములోని ఇరువదిపట్టణాల్లో మంచినీటికి కటకటఏర్పడిందని శ్రీ రామానాయుడు అన్నారు. ప్రభుత్వం రు. 20 లక్షలు ఇవ్వవలసినదిగా కేంద్రాన్ని కోరింది. ఒక్కొక్క ముఖ్యపట్టణానికి లక్ష రూపాయల చొప్పున కావాలి.

11వ సంయుక్త వారం
నేడే చూడండి

సెంచరీ థియేటర్స్ (02 వ వారం)
దమారదార్
సాగర్ అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
—వాణి రిలీజ్

8వ సంయుక్త వారం
కిరన్ ప్రొడక్షన్స్:
నీలాఆకాశ్
(ఈస్టుమన్ కలర్)
నిర్మాత, దర్శకుడు:
రాజేంద్ర భాటియా
సంగీతం:
మదన్ మోహన్
తారా: మాలాసిన్హా, ధర్మేంద్ర, మెహమూద్, శశికళ.
ప్యాలెస్-హైదరాబాద్
మినర్వా-సికింద్రాబాద్
రోజు 8 ఆటలు: 3-00, 6-15, 9-30
లిబర్టీ రఘువీర్ చిత్రామందిర్
నాందేడ్ పర్భణి
అప్సర న్యూమజెస్ చిత్రలేఖ
పౌరంగాబాద్ గుల్బర్గా ఎం. టీకర్
-పూర్ణచంద్ అండ్ ప్రభర్స్ రిలీజ్

17వ సంయుక్త వారం
అనుపమానమైన అనురూపాస్పదములలో నిండిన చిత్రం.
ఎన్. ఎన్. సిప్పీ వారి:
గుమ్నామ్
(ఈస్టుమన్ కలర్)
(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే
సంగీతం: శంకర్ జైకిషన్
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
ప్రకాష్ అమర్ చాయా
గుల్బర్గా జాల్నా
శారద-నాందేడ్
—విజయ రిలీజ్

గౌరి ప్రొడక్షన్స్
లోగుట్టు పెరుమాళ్లు కెరుక
(తెలుగు)

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్
నిర్వహణ: యస్. భావనారాయణ
నిర్మాత: వై. వి. రావు
సంగీతం: కోదండపాణి
తారా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.
అశోక్ అలంకార్ మార్కండేయ
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

2 రోజులు మాత్రమే
ఎన్నడూచూడని అత్యద్భుతమల్లయుద్ధ దృశ్యాలుగల చిత్రం.
కె. ఆర్. ఫిల్మ్స్:
రుస్తుమే-హింద్

తారా: దారాసింగ్, ముంతాజ్, కె. యన్. సింగ్, శ్యామ్‌కుమార్, మోహన్ చోటి, మారుతి, హెలెన్.
దర్శకత్వం: కేదార్ కపూర్
సంగీతం: హన్సరాజ్ బెహల్
రాయల్-హైదరాబాద్
మనోహర్-సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
కీ. శే. లాల్ బహదూర్ శాస్త్రి అంతిమ యాత్రా దృశ్యాలు ప్రదర్శించబడుచున్నది.
-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

4వ సంయుక్త వారం
అధునాతన నృత్యాలు సామాన కృత్యాలుగల చిత్రం.
సువర్ణా ఫిల్మ్స్:
ఆటబొమ్మలు
(తెలుగు)

తారా: ఎస్. వి. రంగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.
దర్శకత్వం: జి. విశ్వనాథం
సంగీతం: కోదండపాణి
దీపక్ హైదరాబాద్ * నటరాజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 8 ఆటలు: 8-00, 6-15, 9-30
మరియు రాజరాజేశ్వరి - వరంగల్
-ఎస్. ఎస్. ఎ పి. రిలీజ్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు సెంట్ మేరిస్‌రోడ్, మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయం

టెండర్ నోటీసు

నెం: 186/EW4 తేది. 7-2-1966

దిగువ నుదాహరించిన పనులకు, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాదు డివిజన్, డయినేజ్ డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్‌లలో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంప్లీట్టు స్వరూపం	కంప్లీట్టు పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాకుమెంట్ల కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేదీ	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చేతేది
1	2	3	4	5	6	7	8	9
1.	జిల్లా బస్‌స్టాండ్ నుండి (సికింద్రాబాద్ రైల్వే బ్రిడ్జివద్ద) మహాత్మాగాంధీరోడ్ విస్తరణ.	k2	16,158/-	405/-	2 నెలలు	5/-	14-2-1966	19-2-1966
2.	రైల్వే బ్రిడ్జినుండి తూనికబ్రిడ్జి ఎదుట గల ముస్లిం స్మశానవాటిక వరకు సిమెంట్ కాంక్రీట్ మహాత్మాగాంధి రోడ్ విస్తరణ	,,	33,980/-	850/-	,,	10/-	,,	,,
3.	హైకోర్టుబిల్డింగ్స్ బట్టలదుకాణం నుండి (తేమ్‌స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట, పాతమున్సిపల్ ఆఫీసుద్వారా సికింద్రాబాద్ రాడిగంజ్ బల్యాండ్ వరకు మహాత్మాగాంధిరోడ్ విస్తరణ సిమెంట్ కాంక్రీట్.	,,	12,247/-	310/-	,,	5/-	,,	,,
4.	టెలిగ్రాఫ్ ఆఫీసునుండి సికింద్రాబాద్ బార్బర్స్ బ్రిడ్జి వద్ద గల డా॥ నాని యా క్లినిక్ వరకు మహాత్మాగాంధి రోడ్ విస్తరణ, సిమెంట్ కాంక్రీట్.	,,	28,192/-	710/-	,,	10/-	,,	,,
5.	పాట్నిరోడ్ నుండి తాజ్ మహల్ హోటల్ ద్వారా మినర్వా టాకీసు వరకు సరోజినీదేవిరోడ్ విస్తరణ, సిమెంట్ కాంక్రీట్.	,,	27,885/-	690/-	,,	10/-	,,	,,
6.	టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆఫీసు నుండి అండర్ గ్రౌండ్ యూరినల్ కమ్ డబ్ల్యు. సి. వరకు సరోజినీదేవి రోడ్ విస్తరణ, సిమెంట్ కాంక్రీట్.	,,	30,881/-	760/-	,,	10/-	,,	,,
7.	అండర్ గ్రౌండ్ యూరినల్ కమ్ డబ్ల్యు. సి. నుండి పన్నీస్‌బార్ వరకు సరోజినీదేవిరోడ్ విస్తరణ, సిమెంట్ కాంక్రీట్.	,,	25,361/-	635/-	,,	10/-	,,	,,

(1) హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజినీర్‌చే 21-2-1966 సా॥ (భారత కాలమానం) 3-00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అట్టివాటిని అదేరోజు సాయంత్రం 4-0 గం॥ తెరువబడును.

(2) షెడ్యూల్లతో టెండర్ డాక్యుమెంట్లు ఈ కార్యాలయం నుండి 19-2-1966 సా॥ 3-00 నుండి 5-00 గం. మధ్యన పైన పేర్కొన్న 7 వ కాలంలోని పైకం చెల్లించి పొందవచ్చును. అట్టి పైకమును హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో పైన పేర్కొన్న 8 వ కాలంలోని తేదీన చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) ధరావతు పైకం సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్లలో పేర్కొనవలెను.

(4) ఇంతకుముందు పంపించినియెడల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండర్ వెంట జతపరచవలెను.

(5) పని మర్యాదను డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం నిర్వహించాలి.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - సికింద్రాబాద్ - డివిజన్, అడిషనల్ కమీషనర్ లేక మంజూరిచేయు అధికారికి హక్కు గలదు.

(టి. ఎన్. లక్ష్మీనారాయణ, బి. ఎ., బి. జి.)
అడిషనల్ కమీషనర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 8-2-1966

వాయిదావేయబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము దారుసలాం మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 9-2-66 బుధవారం సా॥ 8 గంటలకు జరిపి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1966-67 సంవత్సరపు బడ్జెట్ అంచనాల గురించి స్థాయీ సంఘం సిఫారసులు పరిశీలింపబడును.

కార్యదర్శి

11-2-66 శుక్రవారం మ॥ 12-00 గం.

గొప్ప ప్రారంభం

అత్యంత అనుమానాస్పదాల చిత్రీకరించిన అసమాన గాథాచిత్రం

ఎస్. ఎస్. బి. ఫిల్మ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్ట్‌మన్ కలర్)

తా॥ జాయ్‌ముఖర్జీ, సైరాబాను, కన్హయ్యలాల్, నిరంజన్ శర్మ, సింధు, అనితాసేన్, లీలామిశ్ర, సబితా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ (మేటిదర్శకుడు)

సంగీతం: నౌషాద్ (సంగీతనిధి)

పాటలు: ఖుమర్ బారాబన్‌కవి

రాయల్ హైదరాబాదు | ఆషా హైదరాబాదు | నటరాజ్ సికింద్రాబాదు

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్:

రాయల్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. మధ్యన
ఆషా : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. మధ్యన
నటరాజ్ : ఆటల సమయములలో.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

10వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదరాబాద్) | ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 1-45, 6-45, 9-30

రామా (వరంగల్) | అశోక్ (నిజామాబాద్) | శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

శ్రీ కృష్ణమహల్ - నాగార్జునసాగర్

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy M.A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad



హైదరాబాద్ - ఎ

గురువారం ఫిబ్రవరి 10

405.4 మీ(740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి 8లే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 పాంజలి (విజయవాడ నుండి 8లే), 7-30 ఆచంట హేమకుసుమ: వీణ, 7-45 సంగీత శిక్ష, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడ వలె, 9-00 వ్రసారసమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 వ్రసారసమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-01 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 మీరా బెనర్జీ, 2-30 వ్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక వ్రకటనలు, 5-35 విజయవాడ వలె, 5-50 విజయవాడ వలె, 6-00 అం-వా, 6-05 వ్రాంతీయ వార్తలు (ఉర్దూ), (హైదరాబాదు, కడపలు మాత్రమే), 6-15 వ్రాంతీయ వార్తలు, 6-25 వ్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగు వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య వ్రకటనలు, 7-30 చతురంగం (విజయవాడనుండి 8లే), 7-45 రాగం, తానం, పల్లవి (విజయవాడ నుండి 8లే), 8-30 ఢిల్లీ నుండి 8లే, 8-40 సిద్ధేశ్వరి దేవి, 8-55 వ్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (తెలుగు), 10-00 రవిశంకర్, సితార్, 10-30 అం-వా, 10-35 వ్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వ్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 [illegible] 11-45 హైదరాబాద్ ఎ వలె, 12-05 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 ఆచంట హేమకుసుమ: వీణ, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 ఆచంట హేమకుసుమ: వీణ, 2-30 వ్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 8-15 హైదరాబాదు ఎ వలె, పోకస్, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 మనక్కాల్ వరదరాజన్, 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వ్రసార సమాప్తి.

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 వ్రాంజలి, 7-30 సంగీత శిక్షణ, 7-45 చల్లపల్లి కృష్ణమూర్తి, 9-00 అం-వా 8-15 హిం-వా, 8-30 పి. పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 9-00 వ్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలకు. 12-05 గానసుధ, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము. (హైదరాబాదు నుండి 8లే), 1-00 పి పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వ్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక వ్రకటనలు 5-35 గామలక్ష్మి, 5-50 బాలమోర్, 6-00 అం-వా, 6-05 వాద్యబృందం, 6-15 వ్రాంతీయ వార్తలు, 6-25 వ్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాదు నుండి 8లే) 7-00 తె-వా, 7-15 దీక్ష, (హైదరాబాదునుండి 8లే), 7-25 ముఖ్య వ్రకటనలు, 7-30 చతురంగం (రూపకం), 7-45 రాగం, తానం, పల్లవి: ఎన్. సిహాన్. కృష్ణమాచార్యులు, వయోలిన్ (కొవ్వెడి హనుమంతరావు: మృదంగం, 8-30 ఢిల్లీనుండి 8లే, 8-40 చిత్రతరంగిణి, 8-55 వ్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (తెలుగు) (హైదరాబాదు నుండి 8లే), 10-00 చల్లపల్లి కృష్ణమూర్తి, 10-30 అం-వా, 10-35 వ్రసార సమాప్తి.

లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో విజయవాడ గాంధీ నగరంలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ భవనములో జరుగనున్న 81వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ సందర్భమున ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని లోకల్ లైబ్రరీ అథారిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశము జరుపుటకు నిశ్చయించి వారందరికీ తాము ఆహ్వానములు పంపినట్లును, ఆహ్వానములు అందినను, అందకున్న యల్. యల్. ఎ. చెయిర్మెనులు సెక్రెటరీలు అందరు పాల్గొని సమావేశము విజయవంతమొనర్చుటకు యల్. యల్. ఎ. చెయిర్మెనులను కార్యదర్శులందరిని కరీంనగరం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చెయిర్మెన్ శ్రీ బి. వెంకటరామారావు కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమావేశములో పాల్గొనుటకు స్టేట్ మరియు రీజనల్ లైబ్రేరియనులను యల్. యల్. ఎ. సభ్యులను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ప్రముఖులనుకూడ పాల్గొని సలహాలొసంగుటకు ఆహ్వానిస్తున్నారు. లోకల్ లైబ్రరీ అథారిటీల నిర్వహణలో సంభవించెడి చిక్కులను సమస్యలను పరిష్కరించుకొనుటకు వాటిని బలవత్తరముగా చేసి గ్రామగ్రామానికి గ్రంథాలయ ఉద్యమము వ్యాప్తియగుటకు అటువైపు మళ్ళించుటకు వీరందరు సమావేశమై సమష్టిగా చర్చించి నిర్ణయాలు గయికొనుట యెంతేని అవసరమని సమయమును చక్కగా వినియోగించుకొని భవిష్యత్తుకు మార్గదర్శకత్వము చూపినట్లు అగునని కూడ వారు వ్రకటిస్తున్నారు.

కరీంనగరంలో జిల్లాస్పోర్ట్సు అండ్ గేమ్సు సమ్మేళనం

(గోలకొండపత్రిక విలేఖరి)

కరీంనగరం, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 4వ తేదీన కరీంనగరంజిల్లా 4వ స్పోర్ట్సుఅండ్ గేమ్సు (1965-66 సంవత్సరంకొరకు) సమ్మేళనం ఆరంభమైంది. నేడు ఉదయము 8 గంటలకు పోలీసుపరేడ్ గ్రౌండ్‌లో జండా వందనం జరిగినది. ప్రభుత్వము యస్ ఆర్.ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి.వి. చలపతిరావు అధిపులకు ఉదయము 8-30 గంటలకు జిల్లా కలెక్టరు శ్రీ సి.బి.రావు ఐ.ఎ.యస్ వ్రారంభోపన్యాసం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తెలుకాకారావు ఆద్యక్షోపన్యాసంచేస్తూ స్పోర్ట్సు అండ్ గేమ్సులలో విశిష్టముగా పాల్గొని శ్రద్ధ చూపుటద్వారా జిల్లాకు మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చారన్నారు. డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ తె. లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు.

—

నార్నౌల్, ఫిబ్ర 8

పంజాబ్ లోని మహిందర్‌గర్ ప్రజలు మార్చినెల నియ్యంకోటాను కేరళ ప్రజలకు ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ జిల్లా పౌరసమితి నేడు ఈ సమాచారాన్ని వెల్లడిచేసింది.

11-2-66 మ॥ 12-30 గం. గొప్ప విడుదల

అపాయకరంగా జీవించేవారికి అపురూప సందేశాన్నిచ్చే చిత్రం

తేజ్ పిక్చర్స్:

"రాకా"

(కొంతభాగం కలర్)

తా॥ దారాసింగ్, ముంతాజ్, కె.ఎన్. సింగ్, శ్యామ్‌కుమార్, టున్‌టున్, సకీలాబాను, భూపాలి, కొత్తనటి మధుబాల చెల్లెలు గంగ.

దర్శకత్వం: కేదార్ కపూర్

సంగీతం: దత్తారామ్

జియా | మనోహర్ మల్లేపల్లి | సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

తదుపరిమార్పు:

ఎస్టేట్ - హైదరాబాద్

—మెహత, చోక్సీ రిలీజ్

తాష్కెంట్ సద్భావం-శాంతిశక్తులకు చేయూత

(ఒక రాజకీయ పరిశీలకుడు)

"యుద్ధాలకు అంకురార్పణ మానవుల మనస్సులలోనే జరుగుతుంది. అందుకే, ప్రపంచ ప్రజా శ్రేయస్సౌభాగ్య సాధనకు శాంతి రక్షణ ఆవశ్యకమనే భావాన్ని మానవుల మనస్సులలోనే జనింపచేయాలి"అని యునైటెడ్ నేషన్సు విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ రాజ్యాంగ పీఠికలో పేర్కొన్నారు. భారత, పాకిస్తాను దేశాల ప్రజల మనస్సులలో శాంతి, సామరస్య భావాలను పెంపొందించాలని తాష్కెంట్ వకటన నిర్దేశిస్తోంది. మారణ హోమానికి దారితీసే యుద్ధశక్తులపయి శ్రేయస్సౌభాగ్యాలకు దారితీసే శాంతిశక్తులకూ, పట్టూ, విడుపూ లేని రాజనీతిజ్ఞతపయి వాస్తవికమైన పాపంచిక జ్ఞానానికీ విజయముగా తాష్కెంటి ప్రకటనను పరిగణించవచ్చును.

పరస్పర విశేష ప్రచారాన్నినిలుపు చేయడానికి గతంలోకూడా అనేక ప్రయత్నాలుజరిగాయి. భారత, పాకిస్తాను సంబంధాలను మెరుగుపరచడానికి ఉభయదేశాలూ పరస్పర విద్వేష ప్రచారం కొనసాగకుండా చూడాలని 1950 వ సంవత్సరపు నెహ్రూ-లియాకత్ ఒప్పందం ఉద్దాటించింది. ఆ కరువాత 1960 ప్రథమలో భారత, పాకిస్తాను దేశాల యిష్టాగోష్ఠి సమ్రదింపుల సంఘం పత్రికల ప్రచార విధానిని గురించి రూపొందించిన నిబంధనలి కూడా యిదే అంశాన్నిపునరుద్ఘాటించింది. అయితే పత్రికలు తమంతతాముగా నిర్దేశించుకున్న కొన్ని కట్టుబాట్లకు లోబడి వుండడమిగతా యే యీ ఒప్పందాలవల్ల ఆశించిన ప్రయోజనము సిద్ధించలేదు.

శాంతి సాధనకు మనము నిర్దిష్టముగా తీసుకోవలసిన చర్యలనుకూడా నిర్దేశిస్తున్నందున తాష్కెంట్ ప్రకటను విశిష్టమైనదిగా పేర్కొనవచ్చును ఇప్పటి ఆడ్డుగోడలను తొలగించి, గట్టి పునాదులపై శాంతి శక్తులను పటిష్ఠం చేసేందుకు అనువైన వాతావరణము సృష్టించడానికి ఈ ప్రకటన ఒక పద్ధతిని నిర్దేశిస్తోంది. పరస్పర విద్వేష ప్రచారాన్ని గర్హిస్తోంది. ఉభయ దేశాలూ పరస్పర విద్వేష ప్రచారానికి స్వస్తి చెప్పించి, ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందడానికి దోహదముచేసే ప్రచారము కొనసాగేందుకు తగు ప్రోత్సాహమివ్వాలని తాష్కెంట్ ప్రకటనలో నాల్గవ అధ్యాయము పేర్కొన్నది.

పరిశీలిపాయాన్ని రూపొందించడములో సామూహిక ప్రచార సాధనాలు ప్రముఖపాత్రవహిస్తాయి అందువల్ల ఉభయదేశాలమధ్య శాంతి వాతావరణాన్ని సృష్టించి, స్నేహసంబంధాల నుపెంపొందించవలసినబాధ్యత రెండుదేశాలలోని పత్రికలదీ, రేడియోలదీ, తదితర సామూహిక ప్రచార సాధనాలదీను.

తాష్కెంట్ ప్రకటన ఫలితముగా ద్యోతకమయిన సద్భావం ఉభయదేశాల ప్రచారవిధానాలలో ప్రతిఫలించింది. పాకిస్తాను పత్రికుత్సాహానికీ, ప్రతిఖలుగానీ, అగౌరవాన్ని ప్రతిపాదించే ఏ విధమయిన వార్తలకూ, అభిప్రాయాలకూప్రచారమివ్వరాదని తాష్కెంట్ ప్రకటన వెలువడిన తరువాతే భారతపత్రికుత్సాహ తనప్రచారశాఖలకు ఆదేశాలిచ్చింది.

సేనల ఉపసంహరణ భారతదేశానికి పాకిస్తాన్ సేనా ప్రధానిరాక భారత-పాకిస్తాన్ మైత్రీసంఘం సావన, యుద్ధఖయిదీలమార్పిడి, దౌత్యసంబంధాల పునరుద్ధరణ యీ మొదలైన కార్యకలాపాలకు దేశవ్యాప్తంగా రేడియోలోనూ, పత్రికలలోనూ విస్తృతప్రచారము ఇవ్వడం జరిగింది.

తాష్కెంట్ ప్రకటన ధర్మమూ అని భారత-పాకిస్తాన్ దేశాల వాస్తవికగమ్యం చేరుకోవడం సాధ్యమయిందనీ, ఉభయదేశాలమధ్య అత్యంత స్నేహపూర్వకమైన సంబంధాలను నెరపుకునేందుకు తగు వాతావరణం ఏర్పడిందనీ భారత ప్రభుత్వమూ, రాజకీయ నాయకులూ, భారత ప్రజలూ భావిస్తున్నారు.

ప్రభుత్వ విధానాలతో భేదించినవిమర్శించేందుకు సంపూర్ణ స్వేచ్ఛగల భారత పత్రికలు తాష్కెంట్ ప్రకటన పరమలక్ష్యాన్ని సాధించడంలో పూర్తి సహకారాన్నిస్తున్నాయి. "భారత ఉపఖండంలో శాంతిసాధనకు తాష్కెంట్ ప్రకటన మైలురాయి" అని భారత పత్రికలు ముక్తకంఠంతో ఘోషించాయి. తాష్కెంట్ ప్రకటనవల్ల జనించిన సద్భావానికివిరుద్ధమైనవార్తలనుగానీ, అభిప్రాయాలనుగానీ భారత పత్రికలు ప్రచురించడంలేదు.

పాకిస్థానులో కూడా మంచి మార్పులే వచ్చాయి. పాకిస్థాన్ వార్తాపత్రికలనుచూస్తే, యీవిషయం సుస్పష్టమవుతుంది. ఆడపా దడపా,ఎక్కడో రాజకీయఅవకాశవాదులు మాట్లాడేవారుకూడా,చెవాకులను మిరహాయిస్తే మొత్తంకీమీదపాకిస్థాను ప్రచార విధానంలో గణనీయమైన మార్పే వచ్చిందని చెప్పవచ్చు.

ఉభయపక్షాలు లక్ష్యశుద్ధితో వ్యవహరిస్తేనే తాష్కెంట్ ప్రకటన ఆశించిన ఫలితాలనిస్తుంది. ఇందుకు ఉభయదేశాలలోని ప్రచార సాధనాలు యిష్టపూర్వకమైన సహకారాన్నిచ్చి ప్రజలమనస్సులలో శాంతిబీజాలు నాటాలి.

విభజన ద్వారా కాశ్మీరు సమస్య పరిష్కారం!

(యు.పి.ఎస్)

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఇండో-పాకిస్తాన్‌లకు ఎటువంటి కష్టనష్టాలు లేకుండా ఇద్దరి మధ్య ఇక ముందు ఏవివదమైన పొరుపులు తలెత్తకుండా ప్లెబిసైట్ అనే పదానికి ఏకోశానా తావులేకుండా విభజన ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించటం సాధ్యమని అదే ఉత్తమమయిన మార్గమని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ తమ అభిప్రాయాన్ని సూచించినట్లు ఇచ్చట దౌత్య వర్గాలవారు తెలుపుతున్నారు

ప్రస్తుతమున్న సైనిక శేషిగా కొద్దిగా జాలు అటో ఇటో కదిపి దానినే అంతర్జాతీయహద్దుగా ఇండో-పాకిస్తానులు గుర్తించితే కాశ్మీర్ సమస్య పరిష్కారమయినట్లేనని ఆయన తలుస్తున్నట్లు తెలుస్తున్నది.

అంటే ప్రస్తుత ఆజాద్ కాశ్మీర్ అని పిలువబడుతున్న పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం, పాకిస్తాన్ భూభాగంలో కలసి పాకిస్తాన్ భూభాగంగా గుర్తింపబడాలన్నమాట (అయితే ఇటీవల భారత సాయుధ సేనలు లాహోర్ తదితర రంగాలలో ఆక్రమించుకున్న భూభాగ ప్రదేశానికు తావివ్వకుండా ఆగస్టు 9 నాటి సైనిక శేషిగి అని శ్రీ కోసిగిన్ అభిప్రాయం ధ్వనించినట్లు ఆవర్గాలే తెలియపరుస్తున్నాయి)

తాష్కెంట్ ఒడంబడికలో కాశ్మీర్ సమస్యను గూర్చిన ప్రస్తావన ఇటు న్యూఢిల్లీలోనూ, అటు రావల్పిండిలోనూ వివిధ వ్యాఖ్యానాలకు విభిన్న అభిప్రాయాలకు కారణమైంది భారత పత్రికుత్వ దృక్పథం నుంచి చూస్తే కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం అంటే ఇక తాష్కెంట్ ఒడంబడికకు కాశ్మీర్ సమస్యకు సంబంధమేమీలేదు. (నలు "కాశ్మీర్" అనేది మనకు సమస్యగాదు, సమస్య అనుకునే పాకిస్తాన్‌కు తప్ప) తాష్కెంట్ ఒడంబడిక అనేది కేవలం ఇండో పాకిస్తాన్ మైత్రిని పటిష్ఠం చేయటానికి ఇద్దరిమధ్య రేగిన తగవులను దౌర్జన్యంతోగాక, శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి గాను అంగీకరించింది; ఆగస్టు 5 నాటి తావుకు పైనిబంధనను ఉపసంహరించుకోవాలనే ఆశంమీదనే కాశ్మీర్ సమస్యను గూర్చి ప్రత్యేకంగా గాని, మరేవిధమైనగాని ప్రస్తావన ఆ ఒడంబడికలో లేనేలేదు. కాని పాకిస్తాన్ వాదం మరో మార్గానికి తీసుకువెళ్తున్నది.

నగరంలో మానవ పరిశోధనా సంస్థ

కార్యదర్శి శ్రీ మధుసూదనరెడ్డి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 8

మానవ పరిశోధనా సంస్థ పేరిట ఒక సాంస్కృతిక వైజ్ఞానిక సంస్థను, ఉస్మానియా విశ్వ విద్యాలయంవారి సహకారముతో వచ్చే జూలై ఏర్పరచుటకు కృషిచేస్తున్నామని, ఈ సంస్థ కార్యదర్శి శ్రీ మధుసూదనరెడ్డి చెప్పారు.

జాతి, మత, దేశభేదాలను అధిగమించి శాస్త్రవిజ్ఞానము, వేదాంతం సమ్మిళితం కావటానికి ఈసంస్థ కృషి చేస్తుందని శ్రీ రెడ్డి చెప్పారు.

ఈ విద్యాలయములో ఇరవయి మంది ప్రొఫెసర్లు గౌరవ ఉపాధ్యాయులుగా పనిచేస్తామని చెప్పారనీ, భవననిర్మాణానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం వారు అయిదు ఎకరాల స్థలాన్ని ఇచ్చారని కూడ వీరు వివరించారు.

వచ్చే గురువారమునాడు ఈసంస్థకు లాంఛనప్రాయముగా ప్రారంభోత్సవము జరుపబడుతుందని కూడా వీరు చెప్పారు

ప్రధాన చర్చనీయాంశాలుగా ఆహారం, తాష్కెంట్ ప్రకటన

జైపూరు కాంగ్రెస్‌లో రూపొందే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఫిబ్రవరి పదవతేదీన జైపూరులో ప్రారంభంకానున్న భారత జాతీయ కాంగ్రెసు 70వ సమావేశములో తాష్కెంట్ ప్రకటన, ఆహార సమస్య ప్రధాన చర్చనీయాంశాలు అవుతాయని భావించబడుతున్నది.

వాటిపై వచ్చే ఆరు తీర్మానాలను ఫిబ్రవరి 9వ తేదీన కార్యవర్గము చర్చించుతుంది. ఫిబ్రవరి 11 సబ్జెక్ట్స్ కమిటీ, 12వ తేదీన మహాసభ వాటిని చర్చిస్తాయి.

అంతర్జాతీయ సమస్యలపైనా ఆర్థిక విషయాలపైగాంధీజీ శతజయంతి ఉత్సవాలపైవచ్చే తీర్మానాలు కూడా సభలో చర్చించబడతాయి.

భారత-పాకిస్తాన్ సంబంధాల మీద వచ్చే తీర్మానం ద్వారా భారతప్రధాని తాష్కెంట్ ఒప్పందపు అమలులో సహకరించుమని పార్టీ వారికీ, ప్రజలకూ విజ్ఞప్తి చేస్తారని భావించబడుతున్నది.

తప్పక చూడండి | తప్పక చూడండి

సహజమైన నెట్టింగులు, కలర్ ఫోకసింగ్ లైట్లు, మృదు మధురమైన సంగీతం హృదయమును రంజింపజేయు డ్యాన్సులు.

సినీ నటీనటుల బృందంతో మహోజ్వల

నాటక ప్రదర్శనం

నాగభూషణం సమర్పించు

రవిఆర్టు థియేటర్స్ (రిజిస్టర్డు) వారిచే

"కలికాలం"

సినీ నటీనటులు: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ.

తేదీలు:

10-2-66 కామారెడ్డి: పాతగర్ల్స్ స్కూల్‌లో

12-2-66 నిజామాబాద్: శిర్నపల్లి ఘడిలో

13-2-66 బోధన్: దేశ్‌ముఖ్ ఘడిలో

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 5-2-66

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంకేతం చేసిన వారికి 10-2-66 వరకు అందేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం. తెరువబడును. దరఖాస్తు ఫారములు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డి. బి. ఆఫీసునుండి 9-2-66న పొందవచ్చును.

టెండర్లు అర్థమయ్యేట్లు స్పష్టంగా వ్రాయాలి. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడుకాడు. టెండర్ షెడ్యూళ్ళను, మున్సిపల్ లైబ్రరీశాఖనుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	అంచనా విలువ	ధరావతు పైకం	పూర్తిచేయవలసిన గడువు
			2½%	
1.	యాదగిరి, హన్సేనికుంటలో ప్రతి బ్లాకు (6) యూనిట్లు కలిగిన (5) బ్లాకుల నిర్మాణం, బ్లాకులలో శానిటరీ ఏర్పాట్లు, లేవెటరీబ్లాక్‌తో బ్లాక్ నెం. "13"	12,000/-	302-50	2 నెలలు
2.	,, "14" ,,	12,000/-	302-50	2 నెలలు
3.	,, "25" ,,	12,000/-	302-50	2 నెలలు
4.	,, 41, 42 ,,	19,700/-	492-50	,,
5.	బ్లాక్ నెంబర్లు 13, 14, 25 లకు లోపలివైపు శానిటరీ ఏర్పాట్లు చేయుట.	11,000/-	275-00	,,
6.	బ్లాక్ నెంబర్లు: 30, 40, 41 వెనుక లోపలివైపు శానిటరీ ఏర్పాట్లు చేయుట.	11,000/-	275-00	,,

సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకు 21-2-1966 సాయంకాలం 14-30 గంటలకు అందునట్లుగా ఇంజనీర్-ఇన్-చీఫ్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు విడిగా సీల్డు టెండర్లు కోరుచున్నారు.

వ. నం.	పనియొక్క వివరం	పనియొక్క అంచనా విలువ	చెల్లించవలసిన పైకం: టెక్నికల్ డిపాజిట్	చెల్లించవలసిన పైకం: ధరావతు పైకం	చెల్లించవలసిన పైకం: మొత్తం డిపాజిట్ పైకం
1	లాలాగూడ ప్రాంతంలో నిర్మాణంలోవున్న స్టాఫ్ క్వార్టర్లకు నీటి సరఫరా, డ్రైనేజీల అనిసిలరీ పనులు.	రు. 82 400/-	రు. 412/-	రు. 1648/-	రు. 2,060/-
2.	సీఆఫ్ మండి ప్రాంతంలో నిర్మాణంలో వున్న స్టాఫ్ క్వార్టర్లకు నీటి సరఫరా, డ్రైనేజీల అనిసిలరీ పనులు.	74,000/-	370/-	1480/-	1,850/-

ప్రతిపనికి టెండర్ ఫారం ఖరీదు రు. 2/- నగదులో మాత్రమే చెల్లించి 11-2-66 తరువాత ఇంజనీర్ ఇన్-చీఫ్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయంనుండి నిర్ణీత ఫారంపొంది టెండర్ పంపవలెను. టెండర్ ఫారము నకై పైకం మణియార్డరు ద్వారా 14-2-66 సా॥ 15-0 గం. వరకు అందజేసి అటు తర్వాత వ్యక్తిగతంగా 19-2-66 సా॥ 16-0 గం. వరకు చెల్లించి పొందవచ్చును.

ఇంజనీర్-ఇన్-చీఫ్

సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్.